ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 22, జులై 2026 16 పేజీలు


ఏమయ్యాయో తెలియదన్న ఓ మాజీ

స.హ చట్టానికి సమాధానం ఇచ్చేందుకు జంకుతున్న యంత్రాంగం

భూభారతిలో లేని పార్టేషన్లకు తెగబడ్డారు

అడుగడుగునా దొంగ సర్టిఫికెట్లు

తవ్వేకొద్దీ అవినీతి ఊట

ఆపరేటర్ రమేష్‌కి ఇచ్చింది అప్పేనట

లంచం కాదని జిపిఓ ఫోన్ సంభాషణ

దొంగల్ని వదిలేస్తున్నారంటూ ఆవేదన

ఇంతకీ ఆ దొంగలెవరో వాళ్ళకి తెలిసుండిలిగా

వ్యవస్థ నాశనానికి ఔట్‌సోర్సింగే కారణమా



# దమ్మపేటలో అవినీతి ఫైళ్లు.. మాయం?



2వ పేజీలో...

### భూభారతిలో లేని పార్టేషన్ ఎలా చేశారు ?

మండలంలోని ఓ ప్రధాన రెవెన్యూ గ్రామంలో ఆరెకరాల చిల్లర ఖరీదైన సాగు భూమికి(మొత్తం మూడు సర్వే నెంబర్లు) ప్రస్తుతం సత్తుపల్లిలో నివాసముంటున్న ఓ మాజీ బ్యాంకు ఉద్యోగి పూర్వపు పట్టాదారుగా ఉన్నారు. కాగా ఈమధ్యనే దీన్ని ఆ ఒరిజినల్ పట్టాదారు కుటుంబంతో కనీసం ఎలాటి రక్తసంబంధమూ లేకుండానే.,"పార్టేషన్ మాడ్యుల్ సపోర్ట్‌తో" భాగస్వామ్యమంటూ ఏకంగా ఆ ఆరెకరాల చిల్లర మొత్తం భూమినీ "చీకటి" లో కలిపేశారు. పట్టాదారుకూ అక్రమంగా మ్యుటేషన్ పొందినవారికీ మధ్య ఏవిధమైన సంబంధం లేదు. హిందూ వారసత్వ చట్టం నిర్దేశించిన "ఏక్లాస్" కూడా వర్తించదు. అంతదాకా ఎందుకూ వీళ్ళిద్దరి సామాజిక వర్గమే అసలు ఒకటికాదు. మరి ఇలాంటి పరిస్థితుల్లో..

అశ్వారావుపేట/దమ్మపేట : ప్రభాతవార్త : దమ్మపేట రెవెన్యూ వ్యవస్థని అంతా కలిసి సర్వనాశనం చేసేశారు. ఇక్కడ గతంలో పనిచేసిన ప్రతీ తహశీల్దార్‌కూ ఒక్కొక్కరికి ఒక్కో చరిత్ర ఉన్నది. ఏజన్సీలో గిరిజనేతర వ్యక్తుల మధ్యన భూక్రయవిక్రయాలు నిషిద్ధమైనా.,బరితెగించి.,లక్షలాది రూపాయల లంచాలు దండుకుని.,వందల కోట్ల విలువైన భూములకు దొంగ పట్టాదారుపాస్‌పుస్తకాలు కట్టబెట్టిన, పెడుతున్న ఘన చరిత్రని మళ్ళీ చెప్పక్కర్లేదు. ప్రకృతికి విరుద్ధంగా సాగే ఇలాటివి ఎన్నాళ్ళో నిలబడవు. అవినీతి అధికారుల పాపం ఇన్నాళ్ళకు పండి.,వీరి చీకటి భాగోతాలన్నీ ఇంచక్కా వీధినపడుతున్నాయి. ముష్టిమండ.,నాగుపల్లి.,గొల్లగూడెం.,రెవెన్యూ గ్రామాల పరిధిల్లో ఈ మాజీలు చేసిన దోపిడీల పరంపరలు.,అందుకు వారి దుస్సాహసాలూ చూస్తుంటే వ్యవస్థ ఎంతగా కుళ్ళిపోయిందో అవగతమవుతుంది. ఇందుకు కొన్ని ఉదాహరణలను ఇక్కడ ప్రస్తావించుకుందాం.

# డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

జిల్లాలో 90 శాతం డిజిటలైజేషన్ లక్ష్యాన్ని చేరుకోవాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

ఖమ్మం అర్బన్, జులై 21(ప్రభాతవార్త)




16వ పేజీలో...

## వైద్య వృత్తికే..

అర్హత లేకుండానే నకిలీలతో వైద్యాధికారిగా చెలామణి

# కళంకం

కొత్తగూడెం, ప్రభాతవార్త

తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో నిర్వహిస్తున్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఆర్థోపెడిక్స్) నియామక ప్రక్రియ ఫేక్ సర్టిఫికెట్ల ఆరోపణలతో వివాదాస్పదంగా మారింది. నోటిఫికేషన్ నం.04/2025 కింద దరఖాస్తు చేసిన ఓ అభ్యర్థి స్థానిక కోటాను దుర్వినియోగం చేసేందుకు నకిలీ లేదా మార్ఫింగ్ చేసిన ధ్రువ పత్రాలు సమర్పించారంటూ కొందరు వైద్యులు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్బి) కి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం... సదరు అభ్యర్థి తనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన స్థానిక అభ్యర్థిగా చూపిస్తూ స్కూల్

2వ పేజీలో...

ఫేక్ సర్టిఫికెట్ల ఆరోపణలతో టీవీవీపీ నియామకాల వివాదం

వైద్యుడి అర్హతలపై ఫిర్యాదు.. నకిలీ ధ్రువపత్రాల ఆరోపణలు

స్థానిక కోటా దుర్వినియోగంపై ఫిర్యాదు..

ఇల్లెందులో చర్చనీయాంశమైన వ్యవహారం

ఆరోపణలపై అధికారుల విచారణకు డిమాండ్







## దమ్మపేటలో "అవినీతి ఫైళ్ళు" మాయం !?

### మొదటి పేజీ తరువాయి..

నిజానికి తాజా భూభారతి లో ఏజన్సీలో గిరిజనేతర కుటుంబాల పార్టేషన్ ప్రక్రియే అందుబాటులో లేనప్పుడు దమ్మపేట రెవెన్యూ ఏవిధంగా ఇంతటి అకృత్యానికి తెగబడిందో ఉన్నతాధికారులకే అంతుపట్టడం లేదు. ఈ దారుణానికి సంబంధించిన "ఆర్ఓఆర్ ప్రొసీడింగ్స్" కావాలని.,దీన్తో వాడినటువంటి "ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్" కావాలనీ., భూభారతిలో లేని పార్టేషన్ ఏవిధంగా చెశారని.,కోరుతూ ప్రభాతవార్త ఆర్టిఐ కింద దరఖాస్తు చేసి దాదాపు నాల్గునెలలు దగ్గర పడుతున్నా., ఆ వివరాలు ఇవ్వడానికి దమ్మపేట రెవెన్యూ కార్యాలయం నిలువునా వణికిపోతున్నది. ఓ మాజీ ని దీనిపై కొన్నాళ్ళక్రితం ప్రశ్నిస్తే.,రికార్డులు కనిపించడంలేదని నిస్సిగ్గుగా చెప్పారు. అంటే అక్రమాలు చేశాక పని పూర్తికాగానే సాక్ష్యాలనూ మనుషులతో పాటే చంపేశారన్నమాట. ఇక అసలు విషయానికొస్తే మళ్ళ సత్యం వ్యవహారంలో తహశీల్దార్, జెపిఒ లను సస్పెండ్ చేశారు గానీ.,తదుపరి చర్యలేమిటో ప్రస్తుతానికి తెలియడంలేదు. అంటే సర్కార్ని నిలువునా మోసం చేసి.,బతికున్న వారినే చచ్చినట్లు నకిలీ సర్టిఫికెట్లు పుట్టించి లబ్ది పొందిన వారిపై క్రిమినల్ కేసులుంటాయా ఉండవా.,మళ్ళ సత్యం 5 ఎకరాల పట్టాదార్ పాస్‌పుస్తకాన్ని తిరిగి పునరుద్దరిస్తారా లేదా..అనే అంశాలపై ప్రతీరోజూ ప్రభాతవార్త వరుస కథనాలను అందిస్తుంది. ఇలానే ఈ కార్యాలయంలో దశాబ్దాలుగా సాగుతున్న దారుణాలపైనా ఆసక్తికర అంశాలు మరెన్నో ఉన్నాయి.

**రమేష్‌కి ఇచ్చింది అప్పనట**

ఆపరేటర్ వీర్నాల రమేష్‌కి., జెపిఒ అక్కౌంట్‌నుంచి బదిలీ అయిన రూ.10వేలు కేవలం అప్పేనని తెలిపోయింది. మొన్న ప్రభాతవార్త ఈ అంశంమీద అనేక అనుమానాలను లేవనెత్తిన క్రమంలో.,రమేష్ తనంతట తానుగా జెపిఒతో ఫోన్‌లో మాట్లాడారు. "మీరు నాకు అప్పుగా ఇచ్చారా లేక అంది లంచమా" అని రమేష్ నేరుగా అడిగినప్పుడు అనంతమ్మ స్పష్టంగా ఇది కేవలం అప్పుమాత్రమేనని ధృవీకరించారు. కాగా ఇద్దరు వ్యక్తుల మధ్యన సాగిన ఇంకోఅంశపు సంభాషణలో మరో ఆసక్తికర ప్రధాన అంశమొకటి బయటపడింది. "అసలు దొంగల్ని వదిలేసి సంబంధం లేని వాళ్ళని ఇరికించాలనే ప్రయత్నాలు సాగుతున్నాయి" అంటూ ఆ ఇద్దరూ తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. వీరిద్దరూ అదే కార్యాలయంలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న వారు కావడంతో ఆ ఫోన్ ఆడియో సంభాషణకు ప్రాధాన్యత కనిపిస్తున్నది. ఎవరా దొంగలు.., ఏమా కథ.,అనేది ఇప్పుడు తేలాల్సిన అంశం. పేర్లు పైకి చెప్పుకోలేదు గానీ., ఎవరో ఓ ప్రైవేటు శక్తి మొత్తం కార్యాలయాన్ని భ్రష్టు పట్టిస్తున్నదని.,ఇకనైనా ఇతడి అరాచకాలపై పోరాటం సాగించాలని., మళ్ళ సత్యం దురాగతంలో ఎవరు శ్లాట్ బుక్‌చేశారో., అంతా వీధినపెట్టాల్సిందేనని., వాళ్ళు మాట్లాడుకోవడం గమనిస్తే.,ఇంకా బోలెడంత అవినీతి బయటపడాల్సినది మిగిలుందని అవగతమవుతున్నది. వీటన్నింటిమీదా రేపటినుంచీ అనేక విషయాలు వెల్లడించడం జరుగుతుంది.

## వైద్య వృత్తికే కళంకం

### మొదటి పేజీ తరువాయి..

సర్టిఫికెట్లు సమర్పించారని, అయితే ఆయన విద్యాభ్యాసం ఎక్కువ భాగం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో జరిగినట్లు ఆరోపించారు. మొదటి తరగతి నుంచి పదో తరగతి వరకు, అనంతరం ఇంటర్మీడియట్, ఎంబీబీఎస్ విద్య కూడా అక్కడే పూర్తి చేసినప్పటికీ, తెలంగాణ స్థానిక కోటా ప్రయోజనం పొందేందుకు తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**సర్టిఫికెట్ల మార్ఫింగ్‌పై అనుమానాలు**

సమర్పించిన విద్యార్హతల ధ్రువపత్రాల్లో వ్యత్యాసాలు ఉన్నాయని, కొన్ని సర్టిఫికెట్లు కంప్యూటర్ ద్వారా మార్ఫింగ్ చేసినట్లు కనిపిస్తున్నాయని ఫిర్యాదుదారులు ఆరోపించారు. సంబంధిత ఆధారాలను ఉన్నతాధికారులకు అందజేసినట్లు తెలిసింది. ధ్రువపత్రాల ప్రామాణికతపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని వారు కోరుతున్నారు. ఈ వ్యవహారం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీసింది. స్థానిక కోటా పేరిట అనర్హులు ఉద్యోగాలు పొందితే తెలంగాణ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. నియామక ప్రక్రియలో పారదర్శకత పాటించి అర్హులకే అవకాశం కల్పించాలని, ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఫిర్యాదుపై ఎంహెచ్ఎస్ఆర్బి, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న దానిపై ఆసక్తి నెలకొంది. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం మాత్రమే ఆరోపణల నిజానిజాలు తేలనున్నాయి.

**ఇల్లెందులో చర్చనీయాంశమైన వ్యవహారం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నట్లు చెబుతున్న ఓ వైద్యుడి అర్హతలపై తీవ్ర ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. సదరు వ్యక్తి సమర్పించిన విద్యార్హత ధ్రువపత్రాలు నకిలీవని, వాటిలో మార్ఫింగ్ జరిగినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయి వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందినట్లు సమాచారం. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, సదరు వైద్యుడు ఉద్యోగ నియామక సమయంలో సమర్పించిన కొన్ని ధ్రువపత్రాల్లో వ్యత్యాసాలు ఉన్నాయని, స్థానిక కోటా ప్రయోజనం పొందేందుకు మార్పులు చేసిన పత్రాలను ఉపయోగించినట్లు ఆరోపించారు. ఈ నేపథ్యంలో సంబంధిత సర్టిఫికెట్ల ప్రామాణికతను పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఫిర్యాదుదారులు కోరారు.

**సమగ్ర విచారణకు విజ్ఞప్తి**

వైద్యుడి విద్యార్హతలు, స్థానికత, నియామక ప్రక్రియ మొత్తం మీద స్వతంత్ర విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్యసేవలపై ప్రజలు విశ్వాసం ఉంచుతున్న సమయంలో ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళనకు గురిచేస్తోంది. అర్హతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, రోగుల భద్రత దృష్ట్యా పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



## ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

**కొత్తగూడెం, జూలై 21 ప్రభాతవార్త**



ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అంకిత్ పాల్గొన్నారు. ప్రతి బీఎల్వో రోజుకు కనీసం 100 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేయాలని, వచ్చే సమీక్ష నాటికి రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని సూచించారు. 50 శాతం కంటే తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఓటరు జాబితాకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, ఆధార్ నంబర్ ఇవ్వడం పూర్తిగా ఐచ్ఛికమని, ఓటర్లపై ఎలాంటి ఒత్తిడి చేయరాదని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో ఫారం సమర్పించిన వారిని మళ్లీ ఆఫ్‌లైన్ ఫారం ఇవ్వాలని కోరరాదని సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని, తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ కేంద్రాల్లో అదనపు సిబ్బందితో పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ రంగప్రసాద్, ఎంఎల్‌టీఓ సాయికృష్ణ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# పోషకాహారంపై ప్రత్యేక దృష్టి : ఐటీడీఏ పీవో

**దుమ్ముగూడెం, చర్ల, అశ్వరావుపేట మండలాల్లో పైలట్ ప్రాజెక్టు**

**రక్తహీనతతో ఉన్న చిన్నారులకు ప్రత్యేక న్యూట్రిషన్ ఫుడ్**

**గిరిజన మహిళల మిల్లెట్ బిస్కెట్లకు అంతర్జాతీయ గుర్తింపు**

**భద్రాచలం, ప్రభాతవార్త జులై 21**



మారుమూల గిరిజన ప్రాంతాల్లోని పాఠశాలల చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జీపీఎస్, ప్రాథమిక, ఎంపీపీ, గురుకుల పాఠశాలల్లో మెనూ ప్రకారం బలవర్ధక ఆహారం అందిస్తున్నామని తెలిపారు. మంగళ వారం ఐటీడీఏ కార్యాలయంలో ఇక్రిశాట్– నంగియా సంస్థ డాక్టర్ల బృందంతో సమావేశమైన ఆయన, గిరిజన మహిళల ఆర్థికాభివృద్ధికి భద్రగిరి మార్ట్ ద్వారా పూర్తిస్థాయి ఆర్గానిక్ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకువస్తున్నామని చెప్పారు. గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లను ప్రధాని నరేంద్ర మోదీ ఖీమన్ కీ బాత్‌లో ప్రశంసించడంతో వాటికి లండన్ వరకు ఆన్‌లైన్‌లో డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. ఇక్రిశాట్ సంస్థ ద్వారా అందించే పోషకాహారాన్ని దుమ్ముగూడెం, చర్ల, అశ్వరావుపేట మండలాల్లోని జీపీఎస్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల చిన్నారులకు అందించాలని కోరారు. అలాగే సంపూర్ణ తృణధాన్యాల పోషక విలువలపై గిరిజన గ్రామాల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇక్రిశాట్-నంగియా బృందం ప్రతినిధులు మాట్లాడుతూ, ఏడు నుంచి పది సంవత్సరాల గిరిజన బాల బాలికలకు పైలట్ ప్రాజెక్టు కింద పౌష్టికాహారం అందించే ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. ఎంపీపీ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంతో అనుసంధానించి పోషకాహారం అందించడంతో పాటు రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి ప్రత్యేక న్యూట్రిషన్ ఫుడ్ అందించే చర్యలు చేపడతామని వెల్లడించారు. భద్రాచలం న్యూట్రిషన్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు సాంకేతిక సూచనలు అందించి గిరిజన ప్రాంతాల చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందేలా సహకరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చందన, ఏడీఎంహెచ్‌వో సైదులు, భద్రాచలం ఇన్‌చార్జి ఎంఈఓ రమ, ఇక్రిశాట్–నంగియా బృందం సభ్యులు డాక్టర్ మాసన్ స్వామికన్నా, డాక్టర్ రూపా బెనర్జీ, డాక్టర్ జూడి థామస్, అభినవ్ ఎం.సి. తదితరులు పాల్గొన్నారు

# నాణ్యతకు తిలోదకాలు

## - రూ.49.75 లక్షల సీసీ రోడ్డు 4 నెలల్లోనే పగుళ్లు

## - నాగినేనిపోలులో సి ఎస్ ఆర్ నిధుల

## దుర్వినియోగంపై గ్రామస్తుల ఆరోపణలు

**సారపాక, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఐటీసీ యాజమాన్యం సిఎస్ఆర్ నిధులు రూ.49.75 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు నాణ్యతలో తీవ్ర లోపాలు ఉన్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం గ్రామం శివారు నంద స్మశాన వాటికకు వెళ్లే రహదారి ఐ టి సి సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డును గ్రామస్తులు పరిశీలించారు.రోడ్డు పూర్తి చేసి 4 నెలలు కూడా కాకముందే పలుచోట్ల బీటలు వారి, కాంక్రీట్ పెళ్లలు ఊడిపోయాయి. స్మశానవాటికకు వెళ్లే మార్గంలో చిన్న వంతెనతో పాటు నిర్మించిన ఈ రోడ్డుపై ఇప్పటివరకు భారీ వాహనాలు తిరగలేదు. అయినా గొరెల మంద, అప్పుడప్పుడు ఒక్క ట్రాక్టర్ ప్రయాణించినప్పటికీ రోడ్డు చీలిపోయిందని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు.చిన్నపాటి వర్షాలకే రోడ్డు ఈ పరిస్థితికి వస్తే గోదావరి వరదల సమయంలో వారం రోజుల పాటు రాకపోకలు ఆగిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన




వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన మట్టి నింపకపోవడం, రక్షణ గోడలు నిర్మించకపోవడం వల్లే ఈ సమస్య వచ్చిందని వారు ఆరోపిస్తున్నారు.ఈ రోడ్డు పనులు చేసిన కాంట్రాక్టర్కే గ్రామంలో నిర్మించనున్న ఐటిసి యాజమాన్యం రూ.1.70 లక్షల విలువైన కల్యాణ మండపం నిర్మాణ పనులు కూడా అప్పగించినట్లు సమాచారం. ఆ పనులు కూడా నాణ్యత లేకుండా ఉంటే ప్రజలకు ప్రమాదమని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఐటిసి యాజమాన్యంతో పాటు సర్పంచ్, పాలకవర్గం వెంటనే స్పందించి నాణ్యత లేని పనులు చేసిన కాంట్రాక్టర్పై చర్యలు తీసుకోవాలని, విచారణ చేసి లోపాలు సరిదిద్ది పునఃనిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సి ఎస్ ఆర్ నిధులు గోదావరి పాలైనయా? అని వారు ప్రశ్నిస్తున్నారు.

# సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవాలి

## - మల్లెల మడుగు సర్పంచ్ మచ్చా నరసింహారావు

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 21;**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రోగ్రాంలో ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకుని ఆన్లైన్ చేసుకోవాలని మల్లెల మడుగు గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చా నరసింహారావు అన్నారు. మల్లెల మడుగు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా వారు పాల్గొని గ్రామస్తుల ఎన్యూమరేషన్ పత్రాలను బీఎల్ఓ లకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామం లోని యువకులు,మహిళలు,పెద్దలు అందరూ ప్రతి ఒక్కరూ తమ యొక్క ఓటర్ గుర్తింపు ను ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బిఎల్ఓ లు,బీఎల్ఏ ల ద్వారా ప్రతీ ఒక్కరూ ఓటును మీ బాధ్యతగా ఆన్లైన్ చేయించుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ లు నాగమణి, దీప్తి, సాహితీ.బీఎల్ఏ సూపర్ వైజర్ చెంచల రాము,బీ ఎల్ ఏ ఆవుల రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్దం నరసింహారావు,సురకంటి ఎల్లారెడ్డి,మానాధి మల్లయ్య,గుంజాల సమ్మక్క తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు కృషి

## - ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి

## - సీతారామ డిస్ట్రిబ్యూటరీ కాల్వల పనులు వేగవంతం

## - వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 21:**

ఎల్నినో ప్రభావం కారణంగా అంతటా వర్షాభావ పరిస్థితులు తీవ్రమయ్యాయని, ఈ ఏడాది పంటలపై ఎక్కువగా ప్రభావం చూపుతుందని, దీన్ని అధిగమించేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.మండల పరిధిలోని జూలూరుపాడు, వినోభానగర్, కొత్తూరు, పాపకొల్లు, బోజ్యాతండా, గుండెపుడి, గంగారంతండా, అనంతారం, కాకర్ల పలు గ్రామాల్లో ఆయన మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా వినోబానగర్ గ్రామ సమీపంలోని సీతారామ లింక్ కెనాల్ ను సందర్శించి గోదావరి నీటి ఉధృతిని పరిశీలించారు. అనంతరం సీతారామ ప్రాజెక్ట్ చంద్రశేఖర్ తో మాట్లాడి గోదావరి నీటి పంపిణీ గురించి వివరాలు తెలుసుకున్నారు. కొత్తూరు శనగచెరువును సందర్శించి, అక్కడ సర్ కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. త్వరితగతిన ఓటర్ల నుంచి ఫారాలను స్వీకరించి బిఎల్ఓలకు అందించాలని నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది కంటే ఈ ఏడాది వర్షపాతం తగ్గిందని, ఇప్పటికే జలాశయాలన్నీ నీటితో కళకళలాడాల్సి ఉండగా నేడు ఆ పరిస్థితి కనిపించటంలేదని అన్నారు. దీంతో రైతులు సమస్యలను ఎదుర్కొంటుండగా, తాగునీటి సమస్య తీవ్రతరం కానుందని అన్నారు. తాగు, సాగు నీటి సమస్యను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలుగా ఆరుతడి పంటలను సాగు చేసే విధంగా రైతులను యంత్రాంగం చైతన్య పరచాలని కోరారు. మండలంలోని చెరువులు, కుంటలను గోదావరి జలాలతో నింపే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇప్పటికే డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం కోసం రైతుల నుంచి భూమిని సేకరించడం జరిగిందని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన కాలువల నిర్మాణం పూర్తిచేసి ప్రతి చెరువులో గోదావరి జలాలను నింపి రైతులకు సాగునీటిని అందించి సస్యశ్యామలం చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. రైతులకు త్వరలోనే ప్రభుత్వం పరిహారాన్ని అందిస్తుందని, రైతులు



సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ తాళ్లూరి రవి, ఎంపీఓ తులసీరామ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, అల్లాడి నరసింహారావు, పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగిలాల్ నాయక్, నాయకులు దుద్దుకూరి మధుసూదన్ రావు, చౌడం నరసింహారావు, పొన్నెకంటి సతీష్ కుమార్, రామిశెట్టి రాంబాబు, నున్న కృష్ణయ్య, సర్పంచులు కొర్సా రమేష్, నవీన్, ప్రసాద్, వేల్పుల నరసింహారావు, లచ్చు నాయక్, నున్న విజయ్, దుద్దుకూరి సమంత్, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, రామిశెట్టి నాగేశ్వరరావు, ఉసికల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల పవిత్ర ప్రకృతి పండుగ.. శ్రీ సీత్లా భవానీ పండగ

## - భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్

**బూర్గంపహాడ్/సారపాక ప్రభాతవార్త:**

బంజారాల పవిత్ర ప్రకృతి పండుగ శీతల భవాని పండుగని చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు చాలా సంతోషంగా జరుపుకునే ఈ పండుగ ఒక జాతర లాగా తలపిస్తుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.మంగళవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామం శివారులో జరిగిన శ్రీ శీతల భవాని పండుగ వేడుకలలో ఆయన పాల్గొని బంజారా సాంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించారు. శీతల భవాని పండగ కార్యక్రమానికి వచ్చిన ఐటీడీఏ పీవోను అంజనాపురం బంజారా గ్రామస్తులు వారి సాంప్రదాయ ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం (ఉంధాలో) ముగిసి, వర్షాకాలం (వర్సాలో) రాకను, టిటపట చిను చినుకులు పడే వేళ సమయంలో వచ్చే శబ్దాలను (అన్నా) వర్ణిస్తుంది. పూటన్), వర్షం కురిసే వేళ తండా ప్రజలు పొందే ఆనందాన్ని సూచిస్తుంది. నవధాన్యాలు పాడిపంటలు (గోగోధాతి, పంట పైలేతి), సంపదతో తండాల ఇళ్లు ఎప్పుడూ దళకళలాడాలని (సే హార్ భరో) అని శీతలా యాడీని వేడుకుంటారు. అలాగే తండాలోని పిల్లలను (బాలక్ బచ్చన్), అన్నదమ్ములను, అక్క చెల్లెలును (భాయ్ ఖాయేన్ ) భాయేన్) చల్లగా చూడాలని, ఎలాంటి దుఃఖం, రోగాలు (భీమారి) రాకుండా కాపాడాలని తల్లిని ప్రార్థిస్తారు. సప్తమాతృకల రూపంలో (సాత్ య్యానేస్ లేన్) తోడలో వేచి ఉన్న "శీతల భవానీ" అమ్మవారిని స్మరిస్తూ తండా ప్రజలు పాటలు పాడుతూ, నృత్యాలు (గీతేస్ గాయేస్, నృత్యేక కణెల్లా) వేస్తూ మందుగ జరుపుకుంటూరు. మహిళల సాంప్రదాయ ఆభరణాలైన ఘుమ్యాలు (ఘుమ్ కా బోలే, కాస్తా చేస్తుంటే ( వేళామా) చప్పుడు చేస్తూ నృత్యం తండా అంతా పచ్చదనంతో (లీలో ఛామో), పెముళ్ళ మురిసిపోతుంది. సంస్కృతిని కాపాడుకుంటూ, తమ తండా ఎల్లప్పుడూ సంతోషంగా (ఖుషియాలి) ఉండాలని, అందుకోసమే తండాలో శీతల భవానీ భక్తితో పూజలు (తార్ పూజా కరొచ్చా) చేస్తున్నామని చెప్పే సంప్రదాయం మొక్కు చెల్లించుకోవడం. భారతీయ సంస్కృతిలో గిరిజన పండుగలకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ప్రకృతిని దైవంగా భావించి పూజించడం గిరిజన సంస్కృతిలోని అత్యున్నతమైన ఆధారం. అందులో బంజారా (లంబాడీ) గిరిజనులు అత్యంత పవిత్రంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకునే ప్రకృతి ఆరాధన పండుగే దాని పండుగ లేదా "కాటుకు వండగ" ని అంటారు ప్రతి వీరా అషాఢ (జూన్ జూలై) పెద్ద పూసలా కార్తీ వర్షాలు ప్రారంభమయ్యే సమయంలో మొదటి వారం లేదా రెండొవ మంగళవారం రోజున పండుగను జరుపుకుంటారు. బంజారా సంప్రదాయంలో సీతలా భవాని పండుగను మంగళవారం జరుపుకోవడానికి ఆధ్యాత్మిక, చారిత్రక సాంప్రదాయ కారణాలు ఉన్నాయి. మంగళవారం అంటేనే "మంగళాన్ని కలిగించే రోజు.బంజారా సంస్కృతి. ప్రకారం మంగళవారాన్ని శక్తి స్వరూపిణి అయిన మంగళం అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజుగా భావిస్తారు. అవతరించారని వారి నమ్మకం, బంజారాల విశ్వాసం. ప్రకారం మంగళవారం రోజు (అమ్మవారు) భవానీ అత్యంత శక్తివంతమైన రూపంలో భక్తులను అనుగ్రహిస్తుందని విశ్వసిస్తారు. సీతలా భవాని గ్రామాన్ని తండాను, ప్రజలను, పశువులను అంటువ్యాధుల నుండి కాపాడే దేవతగా భావిస్తారు. అందువల్ల మంగళవారం రోజు ఆమెకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బంజారా పెద్దల సంప్రదాయం ప్రకారం తరతరాలుగా పండుగను మంగళవారం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. తమ వశు సంపదను, తండా ప్రజలను కలరా, గాలికుంటు వంటి భయంకరమైన మహమ్మారి వ్యాధుల నుండి, క్రూర మృగాల నుండి రక్షించాలని ప్రకృతి దేవత అయిన సీతలా భవాని పూజకు తండా ప్రజలు, గ్రామ పెద్దలు అధికసంఖ్యలో తరలివచ్చి, పూజారి (ఆ రోజంతా ఉపవాసంతో ఉంటారు. ఆయన ఆధ్వర్యంలో సీతలా భవానికి ధూప, దీపాలు సమర్పించి, తెచ్చిన పాయసాన్ని నైవేద్యంగా పెడతారు. అప్పు జరుగుతున్నంత సేపు సాంప్రదాయ వాయిద్యాలు మోగిస్తూ, భక్తిపాటలు పాడుతాడు. నైవేద్యం మళ్లీ ప్రతీ ఇంటికి నేరుడునేలా చూస్తారు. ఇంటి నుండి తెచ్చిన స్వచ్ఛమైన నీళ్లతో లుంకాడియాను శుభ్రం చేసి కొబ్బరికాయ, పసుపు, కుంకుమ సమర్పించి, గ్రామ శాంతి, ఆరోగ్యం, సుభిక్షం కోసం ప్రార్థిస్తారు. ఈ సమయంలో కొందరికి పూనకం (దేవత అవహించడం) వస్తుంది. తండా ప్రజలు దేవతకు కానుక ఇవ్వడానికి, పూజ సామాగ్రికు కావాల్సిన డబ్బును తండాలో ప్రతీ ఇంటి నుండి చందా రూపంలో వసూలు చేస్తారు. తండాను చల్లగా చూడాలని మొక్కుకుంటూ, దేవతల శాంతి కోసం మేకపోతు లేదా గొర్రెపోతును బలి ఇస్తారు. అలాగే కోళ్లను కూడా బలి ఇస్తారు. బంజారా సంస్కృతిలో శీతలా భవానీ పూజలో ఇచ్చే మేకపోతు బలి కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు, దానికి రక్షణలతో ముడిపడిన



ఒక ప్రత్యేకమైన నమ్మకం ఉంది. "భారీ బోటి లేదా పేరేర్ బోట్ఖి సాతి భవాని (ఏడుగురు భవానీలు)ల నైవేద్యం కోసం బలి ఇచ్చిన మేకపోతు నుండి 7 పెద్ద ఎముకలను, కొంత మాంసాన్ని సేకరించి, ఎలాంటి మసాలాలు లేకుండా కేవలం పసుపు, ఉప్పు మాత్రమే వేసి దీనిని ప్రత్యేకంగా వండుతారు. బలి ఇచ్చిన మేకపోతు యొక్క పేగులను తీసి సాతి భవానీ పూజా స్థలం నుండి లుంకాడియా వరకు పరుస్తారు. పేగులను నేలపై పరచడం ద్వారా భూదేవికి (భర్తీ నూతనం) కూడా నైవేద్యం సమర్పించినట్లు అవుతుందని, దీని వల్ల భూమి సారాన్ని కోల్పోకుండా పంటలు బాగా పండుతాయని నమ్ముతారు. తండాలోని అప్పులు, ఎదులు, మేకలు, ఆవులు, ఎద్దులు, మేకలు, గొర్రెలు వంటి పరు పులన్నింటినీ వరుసగా ఆ పేగుల తోరణం పై నుండి దాటిస్తారు. సమయంలో బలి ఇచ్చిన జంతువు యొక్క రక్తంలో జొన్న ఘుగ్గిని కలిపి పశువుల పైన చల్లుతారు. వేప మండతో రక్తాన్ని చల్లుతారు. కోడిని కూడా బలి ఇచ్చి పశువుల పైన రక్తాన్ని చల్లుతారు. ఆ తర్వాత తండా ప్రజలు కూడా నడుచుకుంటూ వెళ్తారు. దీనిని ఒక రకమైన "దిష్టి తీయడం" లేదా "శుద్ధి చేయడం" అంటారు. మిగిలిన రక్తాన్ని తండా సరిహద్దుల్లో నల్లుతారు. పశువులు, ప్రజలు పేగులను దాని తండాలోకి వచ్చిన తర్వాత, పేగులను అక్కడే మట్టిలో పూడ్చివేస్తారు. అంటే తండా చుట్టూ ఒక అదృశ్య రక్షణ కంచె (సరిహద్దు లోపలికి రాలేవని విశ్వసిస్తారు. పశువులకు ఎలాంటి. రాదని బంజారాల గట్టి నమ్మకం. అలాగే తండాలోకి ఎలాంటి దుష్టశక్తులు, దుష్టశక్తులు, రోగాలు ప్రవేశించవని నమ్ముతారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్పాట్ అడ్మిషన్లకు జూలై 26 తుది గడువు

**పాల్వంచ, జూలై 21, ప్రభాతవార్త:**

ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల, పాల్వంచలో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, ఈ నెల 26వ తేదీ చివరి గడువు అని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ తెలిపారు. డిగ్రీలో చేరాలనుకునే విద్యార్థులకు ఇది చివరి అవకాశమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కళాశాలలో అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ కింద ప్రత్యేక కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బీకాం విభాగంలో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్, సైన్స్ విభాగంలో బీఎస్సీ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ కోర్సుల ద్వారా విద్యార్థులు డిగ్రీ విద్యతో పాటు ప్రాయోగిక అనుభవాన్ని కూడా పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఏఈడీపీ విధానంలో విద్యార్థులు పరిశ్రమలు, సంస్థల్లో అప్రెంటిస్‌షిప్ శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగ రంగానికి అవసరమైన నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాలు, వృత్తిపరమైన అనుభవాన్ని పెంపొందించుకోగలరని తెలిపారు. కోర్సు పూర్తయ్యే సమయానికి విద్యార్థులు డిగ్రీ సర్టిఫికెట్‌తో పాటు పరిశ్రమల్లో పనిచేసిన అనుభవాన్ని కూడా పొందుతారని చెప్పారు. ఐదవ సెమిస్టర్‌లో ఆరు నెలల



అప్రెంటిస్‌షిప్ సమయంలో నెలకు రూ.12 వేల స్టైఫెండ్ అందించనున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సంబంధిత సంస్థల నుంచి ఉద్యోగ ఆఫర్ లెటర్లు పొందే అవకాశాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు. బీఎఫ్ఎస్ఐ కోర్సు పూర్తి చేసిన వారికి బ్యాంకులు, బీమా సంస్థలు, ఆర్థిక సేవల సంస్థలు, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ పూర్తి చేసిన వారికి ఆసుపత్రులు, ఆరోగ్య సేవల సంస్థలు, వైద్య నిర్ధారణ కేంద్రాలు, ఆరోగ్య బీమా సంస్థల్లో ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే స్పాట్ అడ్మిషన్లు పొందాలని, ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల, పాల్వంచను సంప్రదించాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ సూచించారు.




# గిరిజన గురుకుల పాఠశాలల పట్ల ప్రభుత్వం సవితల్లి ప్రేమ చూపిస్తోంది

**పాల్వంచ, జూలై 21, ప్రభాతవార్త:**



జిల్లాలోని గిరిజన ఆశ్రమ, గురుకుల, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు మరియు గిరిజన ప్రాంతాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్య వైఖరి అవలంబిస్తోందని సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించారు. మంగళవారం పాల్వంచ మండలం ఉలవనూరు ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల, కిన్నెరసాని జూనియర్ రెసిడెన్షియల్ కళాశాల, ఉలవనూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) సీపీఎం ప్రతినిధి బృందం సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించింది. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సుమారు 20 వేల మంది ప్రజలకు సేవలందిస్తున్న ఉలవనూరు పీహెచ్‌సీలో ఒక్క వైద్యుడు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, ప్రతిరోజూ వందలాది మంది ఓపీ రోగులకు సరైన వైద్య సేవలు అందించడం కష్టంగా మారిందన్నారు. హాస్పిటల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ లేకపోవడంతో ఫ్యాన్లు, విద్యుత్ సౌకర్యాలు, శానిటేషన్ వంటి ప్రాథమిక వసతులు కూడా సరిగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది, నిధులు, వసతులు తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గిరిజన బాలికలు, బాలుర విద్యాసంస్థల్లో మరుగుదొడ్లు అధ్వాన్నంగా మారాయని, శానిటేషన్ కార్మికుల కొరతతో పరిశుభ్రత పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. కిన్నెరసాని జూనియర్ రెసిడెన్షియల్ కళాశాల రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్నప్పటికీ, ప్రస్తుతం మెనూ ప్రకారం భోజనం అందకపోవడం, వార్డెన్లు తరచూ మారడం, తాగునీటి సమస్య, బోర్లు లేకపోవడం, ప్రహరీ గోడ లేకపోవడం, ఏడాదిగా ఆర్వో ప్లాంట్ పనిచేయకపోవడం వంటి సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ఈ విద్యాసంస్థలో సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అన్నవరం సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి పాకాల వెంకట్రావు, నాయకులు శంకరన్న, మోలాలి, వినోద్, నరేందర్, వెంకన్న, తాటి శ్రీను, జగన్, శ్రీను, రాజు, వాసం సత్యనారాయణ పాల్గొన్నారు.

# రూ.10 కోట్ల హాస్టల్ భవనం పనుల్లో తీవ్ర జాప్యం

**పాల్వంచ, జూలై 21, ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమస్యల సర్వే కార్యక్రమంలో భాగంగా పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిసరాల్లో సీపీఎం నాయకులు పరిశీలన నిర్వహించారు. ప్రభుత్వ హాస్టల్ సౌకర్యం లేని విద్యార్థుల కోసం రాష్ట్రీయ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో రూ.10 కోట్ల వ్యయంతో జి+2 హాస్టల్ భవనం నిర్మాణానికి అనుమతి ఇచ్చి, 18 నెలల్లో పూర్తి చేయాలనే నిబంధనతో ఏడాది క్రితం శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటి వరకు పనులు పునాదుల దశను దాటలేదని వారు ఆరోపించారు. సర్వే బృందం తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుతం భవనానికి పిల్లర్లు మాత్రమే పూర్తయ్యాయి. మొదటి అంతస్తుకు సెంట్రింగ్ పనులు కొనసాగుతున్నాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంకా ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ వర్షాకాలంలో అది సాధ్యమవుతుందా అనే సందేహం వ్యక్తం చేశారు. తొందరపాటు పనుల వల్ల నిర్మాణ నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకువచ్చి భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాలలో కూడా అనేక సమస్యలు ఉన్నాయని సర్వే బృందం పేర్కొంది. బాలురకు, పురుష అధ్యాపకులకు ప్రత్యేక మరుగుదొడ్లు లేకపోవడం, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు క్రీడా మైదానం, ఫిజికల్ డైరెక్టర్ లేకపోవడం విచారకరమని



తెలిపింది. సుమారు వెయ్యి మంది విద్యార్థులు చదువుతున్న కళాశాలలో కొత్తగా రెండు గ్రూపులు ప్రారంభమైనప్పటికీ తగిన భవన సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కళాశాల అవసరాలకు కనీసం మరో పది గదులు నిర్మించాలని కోరారు. అదేవిధంగా జాతీయ రహదారి డ్రైనేజీ నిర్మాణంలో లోపాల కారణంగా వర్షపు నీరు కళాశాల ఆవరణలో నిలిచిపోతూ దోమల పెంపక కేంద్రంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రీయ శిక్ష అభియాన్ ద్వారా నిర్మిస్తున్న హాస్టల్ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌ను డిగ్రీ కళాశాల అవసరాలకు కేటాయించాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా రవికుమార్, పట్టణ కార్యదర్శి పి.తులసిరాం, సెక్రెటేరియట్ సభ్యులు ఎస్‌కే నిరంజన్, పట్టణ కమిటీ సభ్యులు బి.కాంతి, బి.మాధవి, వింజా రాములు, ఎల్.సులోచన, శాఖ కార్యదర్శులు ఎం.డి.యాకోబు, బి.కవిత, బి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తికే కళంకం...

**– అర్హత లేకుండానే నకిలీలతో వైద్యాధికారిగా చెలామణి...**
**– ఫేక్ సర్టిఫికెట్ల ఆరోపణలతో టీవీవీపీ నియామకాలు వివాదం**
**– వైద్యుడి అర్హతలపై ఫిర్యాదు.. నకిలీ ధ్రువపత్రాల ఆరోపణలు**
**– స్థానిక కోటా దుర్వినియోగంపై ఫిర్యాదు..**
**– ఇల్లెందులో చర్చనీయాంశమైన వ్యవహారం**
**– ఆరోపణలపై అధికారుల విచారణకు డిమాండ్**

**కొత్తగూడెం, జూలై 21 ప్రభాతవార్త:** తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో నిర్వహిస్తున్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఆర్థోపెడిక్స్) నియామక ప్రక్రియ ఫేక్ సర్టిఫికెట్ల ఆరోపణలతో వివాదాస్పదంగా మారింది. నోటిఫికేషన్ నం.04/2025 కింద దరఖాస్తు చేసిన ఓ అభ్యర్థి స్థానిక కోటాను దుర్వినియోగం చేసేందుకు నకిలీ లేదా మార్ఫింగ్ చేసిన ధ్రువపత్రాలు సమర్పించారంటూ కొందరు వైద్యులు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్బి)కి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం... సదరు అభ్యర్థి తనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన స్థానిక అభ్యర్థిగా చూపిస్తూ స్కూల్ సర్టిఫికెట్లు సమర్పించారని, అయితే ఆయన విద్యాభ్యాసం ఎక్కువ భాగం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో జరిగినట్లు ఆరోపించారు. మొదటి తరగతి నుంచి పదో తరగతి వరకు, అనంతరం ఇంటర్మీడియట్, ఎంబీబీఎస్ విద్య కూడా అక్కడే పూర్తి చేసినప్పటికీ, తెలంగాణ స్థానిక కోటా ప్రయోజనం పొందేందుకు తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**– సర్టిఫికెట్ల మార్ఫింగ్‌పై అనుమానాలు**

సమర్పించిన విద్యార్హతల ధ్రువపత్రాల్లో వ్యత్యాసాలు ఉన్నాయని, కొన్ని సర్టిఫికెట్లు కంప్యూటర్ ద్వారా మార్ఫింగ్ చేసినట్లు కనిపిస్తున్నాయని ఫిర్యాదుదారులు ఆరోపించారు. సంబంధిత ఆధారాలను ఉన్నతాధికారులకు అందజేసినట్లు తెలిసింది. ధ్రువపత్రాల ప్రామాణికతపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని వారు కోరుతున్నారు. ఈ వ్యవహారం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీసింది. స్థానిక కోటా పేరిట అనర్హులు ఉద్యోగాలు పొందితే తెలంగాణ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. నియామక ప్రక్రియలో పారదర్శకత పాటించి అర్హులకే అవకాశం కల్పించాలని, ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఫిర్యాదుపై ఎంహెచ్ఎస్ఆర్బి, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న దానిపై ఆసక్తి నెలకొంది. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం మాత్రమే ఆరోపణల నిజానిజాలు తేలనున్నాయి.

**– ఇల్లెందులో చర్చనీయాంశమైన వ్యవహారం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నట్లు చెబుతున్న ఓ వైద్యుడి అర్హతలపై తీవ్ర ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. సదరు వ్యక్తి సమర్పించిన విద్యార్హత ధ్రువపత్రాలు నకిలీవని, వాటిలో మార్ఫింగ్ జరిగినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయి వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందినట్లు సమాచారం. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, సదరు వైద్యుడు ఉద్యోగ నియామక సమయంలో సమర్పించిన కొన్ని ధ్రువపత్రాల్లో వ్యత్యాసాలు ఉన్నాయని, స్థానిక కోటా ప్రయోజనం పొందేందుకు మార్పులు చేసిన పత్రాలను ఉపయోగించినట్లు ఆరోపించారు. ఈ నేపథ్యంలో సంబంధిత సర్టిఫికెట్ల ప్రామాణికతను పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఫిర్యాదుదారులు కోరారు.

**– సమగ్ర విచారణకు విజ్ఞప్తి**

వైద్యుడి విద్యార్హతలు, స్థానికత, నియామక ప్రక్రియ మొత్తం మీద స్వతంత్ర విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్యసేవలపై ప్రజలు విశ్వాసం ఉంచుతున్న సమయంలో ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళనకు గురిచేస్తోంది. అర్హతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, రోగుల భద్రత దృష్ట్యా పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు

# నీట్ విద్యార్థుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

**ఆళ్లపల్లి 21 జులై ప్రభాతవార్త:**

పేపర్ లీకేజీలు, మరియు పరీక్షల నిర్వహణలో వైఫల్యాలపై విద్యార్థులు, యువజన సంఘాలు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారని ఈ క్రైసిస్ వల్ల తమ భవిష్యత్తు అంధకారంగా మారుతోందని, ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారని ప్రధానంగా వ్యక్తమవుతున్న సమస్యలు, ప్రభుత్వ స్పందన కరువైందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆళ్లపల్లి మండల కార్యదర్శి బట్టు సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఢిల్లీలో నీట్ విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని నిరసన తెలుపుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో పేపర్ లీకేజీలు, మరియు పరీక్షల నిర్వహణలో వైఫల్యాలపై విద్యార్థులు, తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తే వారిపై లాఠీ చార్జి చేయడం సరైనది కాదని తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మెస్సు గోపాల్ ,బత్తిని సత్యం, గాదెరాజు, వీరభద్రం, కృష్ణ,సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఫైన్ హై స్కూల్‌లో ఘనంగా లూసిడా హ్యాండ్‌రైటింగ్ శిక్షణ కార్యక్రమం విజయవంతం..



**బోనకల్, ప్రభాతవార్త:** స్థానిక ఫైన్ హై స్కూల్‌లో శంకు చక్ర వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల లూసిడా హ్యాండ్‌రైటింగ్ శిక్షణ కార్యక్రమం మంగళవారంతో విజయవంతంగా ముగిసింది.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగంలో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ శిబిరంలో పాఠశాలకు చెందిన 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా తెలుగు, హిందీ మరియు ఇంగ్లీష్ మూడు భాషలలో స్పష్టంగా, వేగంగా మరియు సుందరంగా ఎలా రాయాలో లూసిడా నిపుణులు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. సరైన పద్ధతిలో పెన్ను పట్టుకోవడం, అక్షరాల పరిమాణం, వాక్యాల మధ్య దూరాలు మరియు చేతివ్రాత శైలిని మెరుగుపరుచుకునేందుకు పలు మెళకువలను నేర్పించారు. ఈ సందర్భంగా ఫైన్ హై స్కూల్ కరెస్పాండెంట్ షేక్ అన్వర్ పాషా మాట్లాడుతూ,విద్యార్థుల విద్యా ప్రయాణంలో చేతివ్రాత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. "లూసిడా హ్యాండ్‌రైటింగ్ శిక్షణ అనేది విద్యార్థుల చేతివ్రాతను ఎంతగానో మెరుగుపరుస్తుంది. అందమైన, స్పష్టమైన రాత వల్ల పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి, ఆత్మవిశ్వాసం పెరగడానికి ఇది ఎంతగానో దోహదపడుతుంది" అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా మరిన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత, లూసిడా సంస్థ ప్రతినిధులు, ప్రముఖ ట్రైనర్లు పి. ప్రశాంత్, సిద్ధార్థ, టి. సర్వేష్, కె. సాయిలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యం అభినందనలు తెలిపింది.

# అభివృద్ధిని అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్న బీఆర్ఎస్

- అసత్య ప్రచారాలతో ప్రజలను మోసం చేయలేరు
- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్



మధిర జూలై 21 ప్రభాతవార్త:

మధిర నియోజకవర్గం లో మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడమే పనిగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ విమర్శించారు.మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, మధిరలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని, అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.మధిర బ్రిడ్జికి సుమారు 200 మీటర్ల దూరంలో వైరా నది లో పేరుకుపోయిన మట్టిదిబ్బలను తొలగించే పనులను రిటైనింగ్ వాల్ నిర్మాణంలో భాగంగా సాంకేతిక నిపుణుల సూచనల మేరకే జరుగుతున్నాయని తెలిపారు. నది ప్రవాహం సజావుగా కొనసాగేందుకు, నిర్మాణ పనులు సురక్షితంగా పూర్తి కావడానికి ఈ పనులు అత్యంత అవసరమని చెప్పారు.ప్రతి చిన్న అభివృద్ధి పనిని కూడా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని లక్ష్యంగా చేసుకుని విమర్శించడం బీఆర్ఎస్ నాయకుడు కమల్ రాజ్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయ లబ్ధి కోసం అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మధిర అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక ప్రతి పనిలోనూ అడ్డంకులు సృష్టిస్తూ చౌకబారు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజల కోసం జరుగుతున్న అభివృద్ధి పనులపై బురదజల్లడం వల్ల అభివృద్ధి ఆగదని, ప్రజలు కూడా ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, మధిర అభివృద్ధి కోసం నిరంతరం కట్టుబడి పనిచేస్తుందని పారుపల్లి విజయకుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# స్వచ్ఛ మధిరే లక్ష్యంగా 90 రోజుల యాక్షన్ ప్లాన్

- పారిశుధ్య ప్రణాళికకు శ్రీకారం
- ఇంటి వద్దే తడి, పొడి చెత్త విభజన
- ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత



మధిర జూలై 21 ప్రభాతవార్త:

పరిశుభ్రతలో మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికే ఆదర్శంగా నిలుపుదామని, ఇందుకు ప్రజలందరూ పూర్తిగా సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణను సరికొత్త ప్రమాణాలతో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో మున్సిపల్ కార్యాలయంలో ఖీమన మధిర – మన బాధ్యతఖీ కార్యక్రమంలో భాగంగా ప్రతిష్టాత్మకమైన 90 రోజుల శానిటేషన్ యాక్షన్ ప్లాన్‌ను మంగళవారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వచ్ఛమైన మధిర లక్ష్యంతో రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో గర్వకారణమని కొనియాడారు.ఈ బృహత్తర కార్యక్రమం కేవలం అధికారుల బాధ్యతే కాకుండా, ప్రతి పౌరుడు తన వంతు కర్తవ్యంగా భావించి భాగస్వాములైనప్పుడే పరిపూర్ణ విజయవంతం అవుతుందని స్పష్టం చేశారు.ఈ ప్రణాళికలో భాగంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులోనూ పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టనున్నట్లు సుజాత వెల్లడించారు. తొలి దశలో పైలట్ ప్రాజెక్టు కింద 4, 8, 17, 18, 19 వార్డులను ఎంపిక చేసి చెత్త సేకరణ విధానాన్ని మరింత క్రమబద్ధీకరించామన్నారు. ఈ వార్డుల్లో ప్రత్యేక షెడ్యూల్ అమలు చేస్తున్నామని, సోమవారం, బుధవారం, గురువారం, శనివారం రోజుల్లో తడి చెత్తను, అలాగే మంగళవారం, శుక్రవారం రోజుల్లో పొడి చెత్తను సేకరించనున్నట్లు తెలిపారు.ఈ సరికొత్త విధానం విజయవంతం కావడానికి పట్టణ ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.గృహిణులు, పౌరులు ఎవరికి వారు బాధ్యత తీసుకొని, ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల చైతన్యం, అధికారుల పర్యవేక్షణతో మధిరను రాష్ట్రంలోనే నంబర్ వన్ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ఈ 90 రోజుల యాక్షన్ ప్లాన్ ఎంతగానో దోహదపడుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోన ధని కుమార్, మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ పాల్‌తో పాటు వార్డు కౌన్సిలర్లు బి. రమణ నాయక్, బి. రేవతి, జి. మాధురి, ఎస్కె. రసీద్దున్, ఎన్.రాజేశ్వరి,యం. వినయ్ కుమార్,బి. విజయ్ కుమారి,డి. నాగార్జున,మున్సిపల్ అధికారులు,మెప్మా సిబ్బంది, శానిటేషన్ వర్కర్లు పాల్గొన్నారు.

# ఆస్పత్రులను హోటళ్లు తనిఖీ చేసిన కమిషనర్



మధిర జూలై 21 ప్రభాతవార్త : మధిర పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులు హోటలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ పాల్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ తనిఖీలలో భాగంగా సంబంధిత యజమానులకు పర్యావరణ పరిశుభ్రతపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బయో వేస్టేజీ ని సక్రమంగా తరలించే చర్యలు చేపట్టాలని అన్నారు. హోటలలో నాణ్యమైన పదార్థాలను విక్రయించాలని పరిశుభ్రత కు సూచనలు చేశారు.




# ఢిల్లీలో చార్జీలకు నిరసనగా కేంద్ర దిష్టిబొమ్మ దగ్ధం

మధిర జూలై 21 ప్రభాతవార్త :



ఢిల్లీలో విద్యార్థుల పై విచక్షణ రహితంగా పోలీసులు నిర్వహించిన లాఠీ చార్జి కి నిరసనగా మంగళవారం పట్టణంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. మధిరలో భగత్ సింగ్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం కేంద్ర దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపా ఉపాధ్యక్షులు పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ భారతదేశంలో మొదలైన మరో స్వాతంత్ర పోరాటం ఉద్యమం గా పేర్కొన్నారు. దేశంలో బిజెపి,మోడిని గద్దె దించడానికి సిద్ధమైన యువపోలీసులు బిజెపి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలుగా యువతపై ఇష్టానుసారంగా దాడులు చేశారన్నారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా 20 మందికి పైగానే చనిపోయిన విద్యార్థులు చనిపోయిన కనీసం స్పందించని నియంత మోడీ, అమిత్ షా, బిజెపి నేతలు నైతిక బాధ్యత వహిస్తూ మోదీ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఛలో పార్లమెంట్ కి లక్ష మంది యువత పెద్ద ఎత్తున తరలివచ్చారన్నారు. పార్లమెంట్ గేటు దగ్గరికి శాంతియుతంగా వెళ్ళిన యువతపై రక్తపచ్చేలా లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగం, పార్లమెంట్ గేట్ దగ్గరికి వస్తే కాల్చి చంపడానికి గన్నులకు ఎక్కుపెట్టి ఉంచిన పోలీసులు వ్యవహార శైలితో నేటితో దేశంలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూనీ అయిందని,యువతపై చేసిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ దాడులకు పాల్పడిన పోలీసులను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పడకంటి మురళి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు మందా సైదులు,పాపినేని రామ నరసయ్య, తెల్లప్రోలు రాధాకృష్ణ, మందడపు ఉపేంద్ర, పుచ్చకాయల కిషోర్,సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దుకాణాలపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు

- గుట్కా, సిగరెట్ల విక్రయాలపై కఠిన హెచ్చరిక



**ముదిగొండ, ప్రభాతవార్త జూలై 21:** ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మురళి ఆదేశాల మేరకు మంగళవారం ముదిగొండ మండల కేంద్రంతో పాటు న్యూ లక్ష్మీపురం ప్రాంతంలోని పాఠశాలల సమీపంలో ఉన్న పాన్ షాపులు, కిరాణా దుకాణాలు మరియు పరిసర ప్రాంతాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.విద్యార్థులను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, క్రయవిక్రయాలను పూర్తిగా అరికట్టడమే ఈ ప్రత్యేక తనిఖీల ఉద్దేశమని ఇన్స్పెక్టర్ మురళి తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలకు సమీపంలో ఉన్న దుకాణదారులకు గుట్కా, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదని పోలీసులు కఠినంగా హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇటువంటి ఉత్పత్తులను విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ప్రజలు, దుకాణదారులు పోలీసులకు సహకరించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిషేధిత వస్తువుల విక్రయాలను పూర్తిగా నివారించాలని ఇన్స్పెక్టర్ మురళి కోరారు. మండల వ్యాప్తంగా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలి

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి
- బిఎల్ఏలు బాధ్యతాయుతంగా పనిచేయాలి




లక్ష్మీదేవిపల్లి, జూలై 21 ప్రభాతవార్త:

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించి, అర్హులందరికీ ఓటు హక్కు అందేలా చూడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో మండల పరిధిలోని లోతువాగు గ్రామంలో మంగళవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రజాప్రతినిధులను ఎన్నుకునే శక్తి ఓటుకే ఉందన్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించే బాధ్యత స్థానిక శ్రేణులపై ఉందన్నారు. ముఖ్యంగా పార్టీ తరపున నియమితులైన బిఎల్ఏలు (బూత్ లెవల్ ఏజెంట్లు) ఎప్పటికప్పుడు ఓటర్ జాబితాలను పరిశీలించి లోపాలను సవరించేలా చూడాలన్నారు. జాబితాలో తప్పుల సరిదిద్దడం, కొత్త ఓటర్ల చేర్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాల్లో బిఎల్ఓలు, బిఎల్ఏలు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. క్షేత్రస్థాయిలో బిఎల్ఓలు, ఎన్నికల అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో ఓటర్ల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా జాబితా తయారీకి సహకరించాలని ఆయన కోరారు. ఎస్ కె యాకూబ్ పాశ, ఈసం రాములు, పట్నం కుటుంబరావు, రజని, రాజు, మహేష్, బోయిన స్వరూప, నబీ, దాసు, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌ఖిలో బిఎల్ఏలు, పార్టీ శ్రేణులు క్రియాశీలకంగా పనిచేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా




చుంచుపల్లి, జూలై 21 ప్రభాతవార్త:

ఎస్ఐఆర్ ప్రక్రియలో పార్టీ శ్రేణులు, బిఎల్ఏలు క్రియాశీలకంగా పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. పారదర్శకమైన, తప్పుల్లేని ఓటరు జాబితా రూపకల్పనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించేందుకు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం చుంచుపల్లి మండల పరిధిలోని గౌతంపూర్, రుద్రంపూర్, పెనగడప గ్రామాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన సాధనమని, అర్హులైన పౌరులెవరూ ఓటరుగా నమోదు కాకుండా ఉండిపోకూడదని పేర్కొన్నారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించడమే కాకుండా, ప్రస్తుతం ఉన్న ఓటర్ల ఓటు హక్కు రద్దు కాకుండా బిఎల్ఏలు (బూత్ లెవల్ ఏజెంట్లు) ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ఈ అవగాహన సదస్సుల్లో మేయర్ మూడ్ గణేష్, నాయకులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, గానగళ్ల వీరాస్వామి, వట్టికొండ మల్లికార్జున్ రావు, తోట రాజు, కె రాములు, నీడలా సుధాకర్, వెంకన్న, కట్ట ఉదయ్, జగదాంబ, తాజుద్దీన్, సర్పంచ్ కళ్యాణి, సీతారాములు, బివి రమణ, బండారి మల్లయ్య, లక్ష్మణ్, గంగారాం, కొవ్వూరి రాజేశ్వరరావు, గుడిపూడి రవి, జోసెఫ్, భిక్షపతి, గిరిజాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మెగా ప్లాంటేషన్.. ఒక్కరోజే 50 వేల మొక్కల నాటకం




కొత్తగూడెం, జూలై 21 ప్రభాతవార్త:

కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ మంగళవారం సంస్థవ్యాప్తంగా మెగా ప్లాంటేషన్ (మహా వృక్షారోపణ) కార్యక్రమాన్ని నిర్వహించింది. "ఏక్ పేడ్ మా కే నామ్" నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఒక్కరోజే 50 వేల మొక్కలు నాటే లక్ష్యాన్ని అమలు చేశారు. కొత్తగూడెం ఇల్లందు బంగ్లాస్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమలరావు, జీఎం (సీపీపీ) ఏ. మనోహర్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ ఆదేశాల మేరకు సంస్థవ్యాప్తంగా ఖాళీ ప్రదేశాలు, ఓపెన్‌కాస్ట్ గనుల ఓవర్‌బర్డెన్ డంపులు, కాలనీల్లో విస్తృతంగా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. బొగ్గు ఉత్పత్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు సింగరేణి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, హరితీకరణ, గని ప్రాంతాల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, పునరుత్పాదక ఇంధన వినియోగం, కాలుష్య నియంత్రణ చర్యల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇల్లందు గెస్ట్ హౌస్ ప్రాంగణంలో 200 వివిధ రకాల పండ్ల మొక్కలు నాటారు. కార్యక్రమంలో జీఎంలు సీహెచ్ వెంకట రమణ, టి. లక్ష్మీపతి గౌడ్, ఎన్. రాఘవేంద్రరావు, సీహెచ్ మురళీధర్, ఎన్విరాన్‌మెంట్ అండ్ ఫారెస్ట్ విభాగం అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నీట్ లీక్ వ్యవహారంపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: న్యూడెమొక్రసీ




కొత్తగూడెం టౌన్, జూలై 21 ప్రభాతవార్త:

నీట్ యూజీ2026 పేపర్ లీక్ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని నిరసిస్తూ మంగళవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్‌తో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్ ఘటనలో అసలు దోషులను అరెస్టు చేయాలని, మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం అందించాలని, గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం కల్పించాలని కోరారు. అలాగే భవిష్యత్తులో పేపర్ లీకేజీలు జరగకుండా కఠిన విద్యా చట్టాలను తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ ఏరియా అధ్యక్షుడు మోత్కూరి మల్లికార్జునరావు, కార్యదర్శి ఎన్. సంజీవ్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వల్లోజు రమేష్, కల్తీ రాములమ్మ, లిక్కి నరేష్ పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# రైతుసేవే పాల్వంచ సొసైటీ పాలకవర్గం ధ్యేయం : సొసైటీ అధ్యక్షులు కొత్వాల

పాల్వంచ, జూలై 21 ప్రభాతవార్త:



రైతుల సేవే ధ్యేయంగా పాల్వంచ సొసైటీ పాలకవర్గం కృషి చేస్తున్నదని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డి.సి ఏం.ఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... 202526 సంవత్సరంలో రబీ సీజన్ లో పాల్వంచ, ప్రభాతనగర్, కారేగట్టు, సోములగూడెం, సంగం (ఐదు) ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 314 మంది రైతులనుండి సుమారు 5.90 కోట్ల విలువ గల 25 వేల క్వింటాళ్ల ధాన్యం రైతుల ద్వారా కొనుగోలు చేశామన్నారు. మొక్కజొన్న పంటకుగాను ఉల్వనూరు కేంద్రం నుండి రైతుల ద్వారా 4.25 కోట్ల విలువగల 17.725 క్వింటాళ్ళ మొక్కజొన్న కొనుగోలు చేశామన్నారు. ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా పైకం రైతులు పొందారన్నారు. రైతులకు ఆన్లైన్ ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం సూచించిన వరి విత్తనాలను పంటగా వేసి ప్రభుత్వం ద్వారా క్వింటాకు 500 రూపాయల బోనస్ పొందాలన్నారు. రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి, రెన్యువల్ చేయించుకోవాలని, తద్వార ప్రభుత్వం 3 శాతం వడ్డీ రాయితిని పొందాలన్నారు. మండలం లోని రైతులు సొసైటీ ద్వారా జరిగే పథకాలను పొంది, సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్మోహన్ రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, యర్రంశెట్టి మధుసూదన్ రావు, భూక్యా కిషన్, సీ.ఈ.వో. జి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవన నిర్మాణ స్థలం కేటాయించాలని వినతి

పాల్వంచ ,జూలై 21,ప్రభాత వార్త:



పాండురంగాపురం తండా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ సోమవారం పాల్వంచ ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించాలంటే శాశ్వత పంచాయతీ భవనం అవసరమని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాల్వంచ బీసీ సంఘం మండల అధ్యక్షుడు, పాండురంగాపురం తండా ఉపసర్పంచ్ మార్గం అంకయ్య యాదవ్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి పంచాయతీ భవనం అత్యంత అవసరమని, భవన నిర్మాణం కోసం తగిన స్థలాన్ని త్వరితగతిన కేటాయించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు**

**ఖమ్మం వైద్య విభాగం జూలై 21 (ప్రభాతవార్త):**

డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ మీటింగ్,గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారి,డాక్టర్ డి రామారావు పి సి ఎన్ డి టి చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి పి సి పి ఎన్ డి టి , (పి సి ఎన్ డి టి )అడ్వైజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో పి సి పి ఎన్ డి టి ( పీసీఎన్ డి టి ) చట్టం అమలు, స్కానింగ్ కేంద్రాల పనితీరు, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణను నిరోధించేందుకు చేపడుతున్న చర్యలు, నమోదిత అల్ట్రాసౌండ్ కేంద్రాల తనిఖీలు, ఫామ్ ఎఫ్ రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ డి. రామారావు మాట్లాడుతూ.. గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత (పీసీఎన్ డి టి )చట్టాన్ని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం, చేయించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాలు, వైద్యులు మరియు సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని నమోదిత అల్ట్రాసౌండ్ కేంద్రాలు ఫామ్ ఎఫ్ రికార్డులను పూర్తిస్థాయిలో, సక్రమంగా నిర్వహించాలని, చట్టంలోని అన్ని నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లా టాస్క్ ఫోర్స్ ద్వారా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, నిబంధనలను ఉల్లంఘించే కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత మీటింగ్ ముగిసిన తర్వాత నుంచి అనగా ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి ఇప్పటివరకు మొత్తం 13 దరఖాస్తులు




రిజిస్ట్రేషన్ కోసం వచ్చాయని వీటిలో ఐదు రెన్యువల్ కి సంబంధించినవి మరియు ఇంకా 13 దరఖాస్తులు సవరణల నిమిత్తమై రావడం జరిగింది.ఆడ శిశువు రక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ, సమాజంలో బాలికల పట్ల వివక్షకు తావు లేకుండా ప్రతి కుటుంబం ఆడబిడ్డను గౌరవించాలని కోరారు. "బేటీ బచావో - బేటీ పడావో" కార్యక్రమం లక్ష్యాల సాధనకు అన్ని శాఖలు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సభ్యులు, డాక్టర్ ఎల్ వేణుగోపాల రెడ్డి, పి ఓ., ఎమ్ హెచ్ ఎన్, డాక్టర్ బిందు శ్రీ పిఓ , డాక్టర్ జి లక్ష్మీనారాయణ డి ఐ ఓ , డాక్టర్ ఎస్ రేష్మ బేగం ఐఎంఏ ప్రెసిడెంట్, డాక్టర్ బి శ్రీవిద్య అసిస్టెంట్ ప్రొఫెసర్ , డాక్టర్ అరుణాదేవి పిఓ ఎన్సిడి, డాక్టర్ ప్రదీప్ బాబు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఎం దుర్గా డిపిఓ, కే వెంకటేశ్వర్లు డి ఎం ఓ ,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం ఏ ) ప్రతినిధులు, రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులు, న్యాయ నిపుణులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- జిల్లాలో 90 శాతం డిజిటలైజేషన్ లక్ష్యాన్ని చేరుకోవాలి**

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి నిర్వహించిన వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఖమ్మం అర్బన్,జూలై 21(ప్రభాతవార్త):**

ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని వేగవంతం చేసి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియ, ఫిర్యాదుల పరిష్కారం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరిస్తూ, ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 80 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని, ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 65 శాతం డిజిటలైజేషన్ జరిగిందని తెలిపారు. జిల్లాలో శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన, మరణించిన ఓటర్ల సంఖ్య సుమారు 55 వేలు (5 శాతం) ఉండగా, వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటే జిల్లాలో సుమారు 85 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లేనని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. సోమవారం ఒక్కరోజే జిల్లాలో 20 వేల మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశామని, ఇదే వేగంతో




పనులు కొనసాగిస్తే రానున్న ఐదు రోజుల్లో 90 శాతం డిజిటలైజేషన్ లక్ష్యాన్ని చేరుకుంటామని కలెక్టర్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించిన మేరకు ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) లక్ష్యం మేరకు ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేసేలా కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ డిజిటలైజేషన్ పురోగతిని సమీక్షిస్తూ లక్ష్యాలను సాధించాలని సూచించారు.పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, 50 శాతం కంటే తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించి బీఎల్‌వోలకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రతి ఓటరుకి అందించిన ఎన్యూమరేషన్ ఫారం నింపడంలో బీఎల్‌వోలు ప్రజలకు సహకరించాలని, ఎన్నికల సంఘం రూపొందించిన అవగాహన వీడియోలను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్‌డీసీ సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డీటీ అన్సారీ, ఇతర ఎన్నికల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారి ఓట్లు మిస్ కావద్దు

**- సర్ ఇంచార్జ్ కమర్థపు మురళి**

**- రాపర్తి శరత్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ**

**ప్రభాతవార్త గాంధీ చౌక్ జులై 21:**

అర్హులైన వారి ఓట్లు మిస్ కాకుండా స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ (ఎస్. ఐ. ఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్ ఐ ఆర్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ క మర్థపు మురళి, మరియు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి కోరారు. మంగళవారం ఖమ్మం నగరంలోని 51 డివిజన్లో జరుగుతున్న సర్ ప్రక్రియను వారు పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లకు పలు సూచనలు చేశారు. ఒక్కో బూతులో ఎంతమంది పర్సంటేజ్ అయిందో తెలుసుకొని అదే విధంగా ఇంకా ఎవరైనా ఓటర్లు ఎన్యుమరేషన్ ఫామ్ తీసుకోకపోయినా గానీ, తిరిగి ఇవ్వనివారు ఎవరైనా ఉన్నా డోర్, టు డోర్ తిరిగి అవి కలెక్ట్ చేయవలసిందిగా సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడంలో బిఎల్ఓల పాత్ర కీలకమని పేర్కొన్నారు. వారికి



సహకారంగా తమ పార్టీ బి ఎల్ ఏ సహకారం కూడా గొప్పదన్నారు స్థానిక డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ఆధ్వర్యంలో ఓటర్లకు ఫారం నింపేందుకు సహాయ సహకారం అందించడం, ఆన్లైన్లో 2002 ఓటర్ల వివరాలు అందజేయడం పై అభినందించారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్, 51 డివిజన్ పార్టీ ఇంచార్జ్ గంగిశెట్టి శ్రీనివాస్, మరియు డిసిసి ఉపాధ్యక్షులు కోసూరి ప్రసాద్, డిసిసి అర్బన్ సెక్రటరీ కోనేటి నారాయణ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రతి విద్యాసంస్థలోని యువతను మై భారత్ పోర్టల్‌లో నమోదు చేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**ఖమ్మం, జూలై 21, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం యువత కోసం ప్రారంభించిన మై భారత్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను ప్రతి విద్యార్థికి చేరేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా యువజన కార్యక్రమాల సలహా సంఘం సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం ప్రారంభించిన మై భారత్ పోర్టల్ ద్వారా యువతకు వివిధ రంగాల్లో అవకాశాలు కల్పిస్తోందన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 14 వేల మంది యువత ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారని, ప్రత్యేక నమోదు కార్యక్రమం ద్వారా ఈ సంఖ్యను మరింత పెంచాలని సూచించారు.జిల్లాలోని ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, నర్సింగ్ కళాశాలలతో పాటు అన్ని విద్యాసంస్థలను సందర్శించి ప్రతి విద్యార్థిని మై భారత్ పోర్టల్‌లో నమోదు చేయించాలని ఆదేశించారు. అలాగే ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులను కూడా తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.జిల్లా స్థాయిలో యూత్ పార్లమెంట్ నిర్వహించి విజేతలను రాష్ట్ర స్థాయికి పంపాలని, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన యువతకు భారత పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో నిర్వహించే క్విజ్ పోటీల్లో విజేతలకు దేశ సరిహద్దు రాష్ట్రాల పర్యటన అవకాశం లభిస్తుందని, కొన్ని కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రధాన మంత్రిని కలిసే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాలపై యువతలో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం, తదితర ఎనిమిది రకాల పోటీలను జిల్లాలో నిర్వహించాలని సూచించారు. జిల్లా స్థాయిలో విజేతలకు కేంద్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.యువతకు భవిష్యత్ కెరీర్‌పై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ప్రతి నెల చివరి ఆదివారాల్లో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య, వివిధ ప్రవేశ పరీక్షలు, ఉద్యోగ అవకాశాలు, రక్షణ రంగం, ఇతర వృత్తి రంగాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు.కెరీర్ గైడెన్స్ కార్యక్రమాల సమర్థ నిర్వహణ కోసం సంబంధిత శాఖలతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, అవసరమైన అధ్యయన సామగ్రి, పరీక్షల విధానం, కెరీర్ మార్గదర్శక సమాచారాన్ని సిద్ధం చేసి విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ వెంకట్రామ్ బాబు, జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి. జ్యోతి , లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎ. రవిప్రసాద్, జిల్లా ఇంటర్మీడి యేట్ విద్యాధికారి కె. రవిబాబు, జిల్లా విద్యాధికారి, జిల్లా యువజన క్రీడల అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ రావు, అడిషనల్ డిఎంహెచ్ఓ., సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వేతనాల కోసం మిషన్ భగీరథ కార్మికుల ధర్నా

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 21:**

అశ్వాపురం మండలం మిట్టగూడెం 40 ఎంఎల్ డి నీటి శుద్ధి కేంద్రం,రథంగుట్ట లో పనిచేస్తున్న కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో గేటు ముందు ధర్నా చేయడం జరిగింది.ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్ మాట్లాడుతూ రిషి కాంట్రాక్టర్ గత 3 నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలను పరిష్కారం చేస్తానని చెప్పి ఒక్క నెల వేసి కాలం గడుపుకుంటూ పోతున్నారు తప్ప సమస్యను పరిష్కరించడం లేదని అధికారులకు కూడా ఎన్నిసార్లు విన్నవించినా పరిష్కారం చేయడానికి చొరవ చూపించడం లేదన్నారు.ఈ సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో దశల వారి ఆందోళన చేపడుతామని



హెచ్చరించారు.తక్షణమే అధికారుల స్పందించి జీతాలు మరియు ఇతర సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేసినారు ఈ కార్యక్రమంలో పాయం నాగరాజు,ఇరపా లక్ష్మణ్,బి సతీష్,ఎ ప్రభాకర్, పి సుజాత, పి జ్యోతి, జె నాగమణి,ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో మెగా ప్లాంటేషన్

**మణుగూరు, ప్రభాతవార్త,జులై 21:**

భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ (సీసీవో ) ఆదేశాలు, సింగరేణి యాజమాన్య సూచనల మేరకు సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లో మంగళవారం భారీ స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమం మెగా ప్లాంటేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే లక్ష ్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడం, జీవవైవిధ్యాన్ని కాపాడడం కోసం అందరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర మైనింగ్ లక్ష్యాలలో భాగంగా ఈ రోజు ఓసీపీ పరిధిలో 550 మొక్కలు నాటగా, ఏరియా వ్యాప్తంగా నిర్దేశించిన 10,000 మొక్కలను మైన్ ప్రాంతాలు, ఓవర్ బర్డెన్ డంపులు, రహదారుల పక్కన నాటనున్నట్లు పేర్కొన్నారు. నాటిన ప్రతీ మొక్కకు జియో ట్యాగింగ్, ఫొటోలు, వీడియోలు నమోదు చేస్తూ వాటి జీవన




శాతాన్ని పెంచేలా నిరంతర సంరక్షణ చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం డి. వెంకటరామరావు, ఏజీఎం (పర్సనల్) ఎస్ రమేష్, ఏరియా ఇంజినీర్ బి. మదన్ నాయక్, ఏరియా,మైన్ అధికారులు శ్రీనివాస్, మేనేజర్ శ్రీరంగ రెడ్డి, సురేశ్, జి. శ్రీనివాస్, కిషన్ రామ్, కళ్యాణ్, స్వప్న, కె. నరేష్, కార్మిక సంఘాల నాయకులు వై రాం గోపాల్, వి.కృష్ణంరాజు, ఇతర అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్థిక స్వయం ప్రతిపత్తి దిశగా రామచంద్రాపురం పంచాయితీ

### - సరికొత్త ఆలోచనతో ఆదాయం సమకూరుస్తున్న సర్పంచ్ భూరెడ్డి స్వాతి

**అశ్వాపురం, ప్రభాతవార్త, జులై 21:**

ఆర్థిక స్వయం ప్రతిపత్తి దిశగా రామచంద్రాపురం గ్రామ పంచాయతీ అడుగులు వేస్తుంది.గ్రామ పంచాయతీ సర్పంచ్ భూరెడ్డి స్వాతి సరికొత్త ఆలోచనతో గ్రామ పంచాయతీ కి అదనపు ఆదాయాన్ని సమకూర్చే పనులు చేపట్టుతూ అభివృద్ధిలో పయనింపచేస్తున్నారు.ఈ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ కి చెందిన ఖాళీ స్థలాల్లో,క్రీడా ప్రాంగణం, వైకుంఠ ధామం,డంపింగ్ షెడ్డు ప్రాంతాలలో జామాయిల్ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సొంత ఆదాయ వనరులను పెంపొందించే



లక్ష ్యంతో పాలకవర్గం,గ్రామ పెద్దలు సంయుక్తంగా నిర్ణయం తీసుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, గ్రామాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.భవిష్యత్తులో ఈ మొక్కలు పంచాయతీకి ఆదాయ వనరుగా మారడంతో పాటు గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోడియం మల్లేశ్వర రావు,కార్యదర్శి తౌఫిక్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## మణుగూరులో ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21:**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు మల్లికార్జున ఖర్గే పుట్టినరోజు వేడుకలు మంగళవారం మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, పట్టణ అధ్యక్షుడు కురం రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పోలమూరి రాజు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు సారంపల్లి రామిరెడ్డి, బానోతు లక్ష్మణ్, బోనగిరి శివ సైదులు, ఐఎన్టీయూసీ స్టేట్ కమిటీ మెంబర్ సామా శ్రీనివాసరెడ్డి, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు మెంబర్ కోలపిన్ని మానస, శివాలయం కమిటీ చైర్మన్ కూచిపూడి బాబు,మండల



యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐతనబోయిన సతీష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి రహీం పాషా, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు పోడుతూరి రవి, పగిడేరు మాజీ సర్పంచ్ బిక్షం, సీనియర్ నాయకులు గణేష్ రెడ్డి, బూర్గుల నరసయ్య, కొమరం రామ్మూర్తి, సాంబశివరావు, అబ్దుల్లా, భాగం రవి, ఖాజా, నానాజీ, వేముల స్వరూప దేవి, మహిళా కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో మంగళవారం రాష్ట్ర హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్, గౌరవ అధ్యక్షురాలు, తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితక్క ఆదేశాల మేరకు ఆ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ



సందర్భంగా హెచ్ఎంఎస్ మణుగూరు వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన మెడికల్ బోర్డుకు 120 మందిని పిలిచి కేవలం 24 మందిని మాత్రమే అన్‌ఫిట్ చేశారని, బోర్డుకు హాజరైన వారందరినీ వంద శాతం అన్‌ఫిట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

### - మణుగూరు ఏరియా ఏజీఎం(పర్సనల్) ఎస్.రమేష్

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీవీ కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ శిబిరం జరుగుతుంది. హైదరాబాద్‌లోని మాత రిసెర్చ్ ఆఫ్ ఆయుర్వేద వైద్యాలయానికి చెందిన సీనియర్ వైద్యులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఈ శిబిరంలో రోగులను పరీక్షించి, వివిధ రకాల వ్యాధుల నివారణకు ఆయుర్వేద మందులు అందజేస్తారు. మణుగూరు ఏరియా సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సొందే కుటుంబరావు

**మణుగూరు, ప్రభాతవార్త,జూలై 21:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఇటీవల 18, 19 తేదీల్లో నిర్వహించిన గిరిజన సమైక్య రాష్ట్ర 3వ మహాసభలలో మణుగూరుకు చెందిన మాజీ ఎంపీటీసీ సొందే కుటుంబరావు గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల స్థాయి నుంచి జిల్లా అధ్యక్షుడిగా, ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన పట్ల మణుగూరు మండల గిరిజన సమైక్య నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సొందే కుటుంబరావు మాట్లాడుతూ.. పోడు భూములకు పట్టాల పంపిణీ, జీవో నంబర్ 3 పునరుద్ధరణ, ఏజెన్సీ చట్టాల పకడ్బందీ అమలు, గిరిజన ప్రాంతాల్లో విద్యావైద్య వసతుల కల్పన వంటి ప్రధాన సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తన ఎన్నిక పట్ల మణుగూరు మండల నాయకులు బాడిశ సతీష్, కనితి సత్యనారాయణ, వజ్రా వెంకటేశ్వర్లు, కన్నెబోయిన ప్రసాద్, గారబోయిన నరేష్ తదితరులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### – మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ యర్నం చిన్నప్పయ్య

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 22:** మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గానూ అతిథి అధ్యాపకుల (గెస్ట్ లెక్చరర్లు) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ యర్నం చిన్నప్పయ్య మంగళవారం ఒక ప్రకటన నలో తెలిపారు. ఇంగ్లీష్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్స్, కామర్స్, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు.సంబంధిత సబ్జెక్టులో కనీసం 55శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణులైన వారు అర్హులని, నెట్,సెట్,పీహెచ్‌డీ ఉన్నవారికి, గతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ల్లో అధ్యాపకులుగా బోధనా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతలు, అనుభవ ధృవపత్రాల ఒరిజినల్, జిరాక్స్ ప్రతులతో ఈనెల 23వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు మణుగూరు డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఇంటర్వ్యూలు జూలై 24న ఉదయం 11:00 గంటలకు కొత్తగూడెంలోని ఎస్.ఆర్. ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## ఇల్లందు మినీ స్టేడియం పనులు తుది దశలో

- నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా క్రీడల అధికారి
- త్వరితగతిన పూర్తి చేసి క్రీడాకారులకు

అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచన

ఇల్లందు అర్బన్, జూలై 21, ప్రభాతవార్త:





ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో అభివృద్ధి చేస్తున్న మినీ స్టేడియం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి స్టేడియాన్ని సందర్శించి నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేడియంలో జరుగుతున్న పనుల నాణ్యత, క్రీడా మౌలిక సదుపాయాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్‌లకు పలు సూచనలు చేస్తూ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పరంధామ రెడ్డి మాట్లాడుతూ, ఇల్లందు, పరిసర ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులు అధిక సంఖ్యలో ఉన్నారని, వారికి మెరుగైన శిక్షణ అందించేందుకు ఆధునిక క్రీడా మైదానాలు అవసరమని అన్నారు. ఈ స్టేడియం అందుబాటులోకి వస్తే జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు సాధన చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహిధర్ మాట్లాడుతూ, త్వరలో 200 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ అందుబాటులోకి రానుందని తెలిపారు. వర్షాకాలంలో కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా సాధన కొనసాగేలా ట్రాక్‌ను నాణ్యమైన ప్రమాణాలతో నిర్మించాలని అధికారులను కోరారు. జిల్లా అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేంద్ర మాట్లాడుతూ, ఇల్లందు ప్రాంతానికి చెందిన పలువురు ప్రతిభావంతులైన అథ్లెట్లు ఈ ట్రాక్‌తో మరింత మెరుగైన సాధన చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం అథ్లెటిక్స్ కోచ్ సుమిత్ కోరి ఆధ్వర్యంలో స్థానిక క్రీడాకారులు జిల్లా క్రీడల అధికారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు, మడుగు సాంబమూర్తి , స్థానిక క్రీడాకారులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మణుగూరు ఆస్పత్రికి రూ.2 కోట్లు కేటాయించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21:

ప్రభుత్వ నిరక్ష      ్యంల్ల వల్ల ఏజెన్సీ ప్రజలకు సరిగ్గా వైద్యం అందక అవస్థలు పడుతున్నారని, మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ.2 కోట్లు కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం పార్టీ బృందంతో కలిసి ఆస్పత్రిని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ.. రోగుల సంఖ్యకు తగినట్లుగా బెడ్లు, వైద్య సిబ్బంది లేకపోవడం ఎంతో ఇబ్బందిగా ఉందని అన్నారు . ఆస్పత్రిలో అంబులెన్స్, తాగేందుకు నీళ్లు, కనీసం సిరంజిలు, ఐరన్ మాత్రలు కూడా అందుబాటులో లేవని మండిపడ్డారు. అత్యవసర వైద్యం కోసం ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, ఆస్పత్రిని 150 పడకలకు అప్‌గ్రేడ్ చేసి నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల సీపీఎం పార్టీ నాయకులు సాంబశివరావు, కొడిశాల రాములు, శ్రావణ్ కుమార్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన టీయూసీఐ నాయకులు



**ఇల్లందు అర్బన్, జూలై 21, ప్రభాతవార్త:** హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, సామాజిక భద్రతా పథకాలను అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ అనుబంధం) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఇల్లందు తహసీల్దార్‌కు, గిరిజన సహకార సంస్థ కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు బోళ్ళ సీతారాములు, వార శ్యామ్ మాట్లాడుతూ, చౌక దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ, గోదాముల నుంచి సరుకుల రవాణా, హాస్టళ్లకు నిత్యావసర వస్తువుల సరఫరా వంటి పనుల్లో హమాలీలు నిరంతరం శ్రమిస్తూ ప్రభుత్వ ఆదేశాలను సకాలంలో అమలు చేస్తున్నారని తెలిపారు. హమాలీల కష్టపడి పనిచేయడం వల్లే పౌర సరఫరాల వ్యవస్థ సమర్థవంతంగా కొనసాగుతోందన్నారు. అయితే ఇంతటి కీలక సేవలు అందిస్తున్న హమాలీ కార్మికులకు భవిష్యనిధి, ఉద్యోగుల రాష్ట్ర బీమా, గ్రాట్యుటీ, ప్రమాద బీమా వంటి సంక్షేమ సౌకర్యాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల ప్రకారం వారికి అన్ని హక్కులు కల్పించాలని, సేవా కాలాన్ని బట్టి గ్రాట్యుటీ చెల్లింపులు జరగాలని కోరారు. అదేవిధంగా విధి నిర్వహణలో గాయపడిన లేదా ప్రమాదాలకు గురైన కార్మికులకు తగిన పరిహారం, వైద్య సహాయం, ఇతర సంక్షేమ ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం వెంటనే హమాలీల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె. రాజు, నాగేశ్, రామచంద్రు, ఎం. శ్యామ్, చంద్రమౌళి, భిక్షపతి పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థినికి అండగా ఎమ్మెల్యే పాయం

పినపాక, ప్రభాతవార్త, జులై 21:



ఇంటర్ లో 992 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గోపాలరావుపేట గ్రామానికి చెందిన గాడుదుల దీక్షి      త స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అండగా నిలిచి ప్రోత్సహించారు. టీజీ ఈఏపీసెట్‌లో మంచి ర్యాంకుతో ఇంజినీరింగ్ సీటు పొందిన దీక్షిత సర్టిఫికెట్ ల వెరిఫికేషన్‌లో జరిగిన సాంకేతిక లోపం కారణంగా ప్రభుత్వ కేటగిరీకి బదులుగా ప్రైవేట్ కేటగిరీలో నమోదు కావడంతో 64 వేల రూపాయల ఫీజు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తోగూడెం ఉపసర్పంచ్ అచ్చా నవీన్ స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి వెళ్లడంతో స్పందించిన ఆయన ఈఏపీసెట్ కన్వీనర్‌కు సిఫార్సు లేఖ అందజేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో అధికారులు రీవెరిఫికేషన్ నిర్వహించి లోపాన్ని సరిదిద్దడంతో విద్యార్థిని దీక్షితను తిరిగి ప్రభుత్వ కేటగిరీలో చేర్చారు. దీంతో ఫీజు రీయింబర్స్మెంట్‌కు మార్గం సుగమమైంది. తమ కుమార్తె చదువుకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకు దీక్షి      త తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇంటర్‌లో 992 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన దీక్షి      తను శాలువాతో సత్కరించి అభినందించారు.

# పోడు రైతులకు అండగా ఉంటా.. అధైర్యపడొద్దు

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- బాధిత గిరిజనులకు పరామర్శ
- ఫారెస్ట్ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం

అశ్వాపురం, ప్రభాతవార్త, జులై 21:



అశ్వాపురం మండల పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న పోడు భూముల ఘటనల్లో బాధితులైన గిరిజన రైతులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం పరామర్శించారు. పోడు రైతులు, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. వేములూరు లో బాధితుల తో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన ఎమ్మెల్యే వెంటనే వారికి మెరుగైన వైద్య సేవల కోసం స్థానిక సర్పంచ్, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిని తోడుగా ఇచ్చి భద్రాచలం పంపించడం జరిగింది. అనంతరం మనుబోతులపాడులో ఫారెస్ట్ అధికారుల దాడికి గురైన గిరిజనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించారు. అటవీశాఖ అధికారులు గిరిజన మహిళలపై విచక్షణారహితంగా దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా ఒక గిరిజన మహిళను క్షేత్ర స్థాయిలో పనిచేసే ఫారెస్ట్ అధికారి జుట్టు పట్టుకుని లాగి, దాడి చేయటాన్ని ఆయన అమానుష చర్యగా అభివర్ణించారు. గిరిజనులపై దురుసుగా ప్రవర్తించిన వారిపై ప్రభుత్వం ఇప్పటికే కఠిన చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. దాడికి పాల్పడిన అధికారిని తక్షణమే సస్పెండ్ చేశారని, అలాగే ఎఫ్.ఆర్.ఓ తో పాటు మరో ముగ్గురు అధికారులకు మెమోలు జారీ చేశారని వెల్లడించారు. భవిష్యత్తులో గిరిజనుల పట్ల చట్టవ్యతిరేకంగా, అమానుషంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోడు భూముల విషయంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాధిత పోడు రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

**బోనకల్, ప్రభాతవార్త :** కేంద్రంలోని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులపై బిజెపి ప్రభుత్వం లాఠీచార్జి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ తెలిపారు. నీటి పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ లో నైతిక బాధ్యత వహించి కేంద్రంలోని బిజెపి విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయటాన్ని నిరసిస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలను అమలు చేస్తూ ప్రజాస్వామ్యతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై రాఠీచార్జి చేయటం దారుణం అన్నారు. నీటి పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజీ వలన కొన్నివేల మంది విద్యార్థులు నష్టపోయారు అన్నారు. దానికి నైతిక బాధ్యత బిజెపి ప్రభుత్వం వహించాలన్నారు. బిజెపి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను మతోన్మాదులతో నింపుతుందన్నారు.

## తనను ఇంట్లో బంధించి దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

*తల్లాడ జూలై 21: ప్రభాతవార్త*

తనను ఇంట్లో బంధించి కొట్టి వాహనాన్ని స్వాధీనం చేసుకున్న మామ మరో యువకుడి పై బి.ఎన్.ఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని మిట్టపల్లికి చెందిన దుబ్బనబోయిన కేశవ్ తల్లాడ ఎస్సై కి ఫిర్యాదు చేశారు తనను ఇంట్లో నిర్బంధించడమే కాక నానా దుర్భాషలాడుతూ అసభ్యకరంగా దూషించిన వారిపై బి.ఎన్.ఎస్ ఐపిసి 323,342 ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

## అన్నారుగూడెం సమస్యలపై ఎంపిడిఓ తో సమావేశం

.. *తల్లాడ జూలై :21 ప్రభాతవార్త*

అన్నారుగూడెం గ్రామపంచాయతీలో సమస్యలపై ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజుతో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ రావు ఉపసర్పంచ్ చర్చించారు మంగళవారం వారు గ్రామంలో కొద్దిపాటి వర్షానికి రోడ్లు జలమయం అవుతున్నాయని దీంతో ఇళ్లలోకి వెళ్లే పరిస్థితి లేదని గ్రామంలో ఎస్సీ



కాలనీలో సైడ్ డ్రైన్స్ నిర్మాణానికి 25 లక్షలు మంజూరు కాగా కాంట్రాక్టర్ అగ్రిమెంట్ చేసుకోకుండా నిర్లక్ష్యం చేయడంతో దళితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు నీటి సమస్య కూడా గ్రామంలో తీవ్రంగా ఉందని గ్రామసభలో తీర్మానాలు చేసిన ప్రయోజనం లేకుండా పోతుందని వాపోయారు ఈ కార్యక్రమంలో పొన్నం కృష్ణయ్య కందుల నారాయణ ఇస్నేపల్లి శ్రీను గుడ్ల వెంకటరత్నం చిన్న కృష్ణ పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే జన్మదిన వేడుకలు

*వైరా టౌన్ జూలై 21 (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే జన్మదిన వేడుకలను వైరాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ పాల్గొని కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మల్లికార్జున ఖార్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మల్లికార్జున ఖార్గే ప్రజాసేవలో విశిష్ట పాత్ర పోషిస్తున్న నాయకుడని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత చురుకుగా సేవలందించాలని ఆకాంక్షించారు. భగవంతుడు ఆయనకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వాంకుడోత్ భిక్యా, ఏన్కూర్ మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కమతాల రేణుక, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొప్పుల ప్రభావతి రెడ్డి, జిల్లా సెక్రెటరీ షేక్ మస్తాన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొట్టే రాజశేఖర్, సెక్రెటరీ సామెల్, సెక్రటరీ పాటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## దమ్మపేటలో తడిపొడి చెత్త బుట్టల పంపిణీ

*దమ్మపేట, జూలై 21 ప్రభాతవార్త*

స్వచ్ఛ గ్రామ పంచాయతీ లక్ష్యంగా దమ్మపేటలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే కార్యక్రమానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. పంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలకు ముఖ్యంగా మహిళలకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేసేందుకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు.



కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంలో గ్రామస్తులు అందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు సిబ్బందికి అందించడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువులు తయారు చేయవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్ కు పంపించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని వివరించారు. సెక్రటరీ బండి అనంత్ కుమార్ సువర్ణ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఇంటిలో చెత్తను వేర్వేరుగా నిల్వ చేయడం అలవాటు చేసుకోవాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, చాట్ల శ్రీను, రూపా రాంబాబు, బత్తుల సాయి, పసుమర్తి కుసుమాంబ, పూనెం పోలమ్మ, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్కేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాల్లో టిఆర్ఎస్ నాయకుల పర్యటన

*అశ్వారావుపేట రూరల్ జూలై 21 ప్రభాతవార్త*

మండలంలో రెడ్డిగూడెం, తోగ్గూడెం, తిరుమలకుంట ఏజెన్సీ గ్రామాల్లో టిఆర్ఎస్ నాయకులు మంగళవారం ముమ్మరంగా పర్యటించి పలువురిని పరామర్శించారు. బీఆర్ఎస్ కీలక నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ భూక్యా ప్రసాద్‌రావు, కాసాని చంద్రమోహన్, జుజ్జూరపు శ్రీరామమూర్తితో పాటు సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు గ్రామస్తులతో మాట్లాడి వర్షాల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు, సీజనల్ జ్వరాలు, గ్రామాల పరిస్థితులు, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉమ్మల బాబురెడ్డి అనారోగ్యంతో ఇంటి వద్ద చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నాయకులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం తీసుకోవాలని సూచిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే తోగ్గూడెం గ్రామానికి చెందిన కుర్సం రాజు ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. అనంతరం అదే గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ కోదండ రామాలయాన్ని సందర్శించిన నాయకులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందిస్తూ ఆలయ నిర్మాణానికి తమ వంతు ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని, ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటామని నాయకులు పేర్కొన్నారు.



# అశ్వారావుపేట వార్త

## కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

*దమ్మపేట రూరల్ జూలై 21 ప్రభాత వార్త :*

మధ్యాహ్నం భోజనం కార్మికుల వేతనం, మెనూ చార్జీలను పెంచాలని ఈనెల 23న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్టు సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు మధ్యాహ్న భోజన కార్మికులతో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. మండల మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ అధ్యక్షురాలు సత్యవతి, మండల కార్యదర్శి జ్యోతి , పాఠశాలలో మండల కమిటీ సభ్యులందరూ సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం సమ్మె నోటీసులు అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామకృష్ణ, జయ, కృష్ణవేణి, పార్వతి, ఈశ్వరమ్మ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నిర్వాసితుల సమావేశం

*దమ్మపేట, జూలై 21, ప్రభాతవార్త*

మండలంలో పట్వారిగూడెంలో మంగళవారం సీతారామ ప్రాజెక్ట్ నిర్వాసితుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన నాయకులు కారం శ్రీరాములు మాట్లాడుతూ నిర్వాసితుల ఆమోదం



తెలుసుకోవాలని వారి హామీ మేరకే ప్రాజెక్ట్ పనులు నిర్వహించాలని ఈ సందర్భంగా పిసా కమిటీ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వానికి ఈ సమస్యలు తెలియపరచాలని నిర్వాసితులను కోరారు. 2019లో సీతారామ ప్రాజెక్ట మొదలుపెట్టి స్థానిక గిరిజన భూములు సీతారామా ప్రాజెక్ట్ నేటి తీరు వాయిగా రికార్డులు మార్చుకున్నారు. నష్టపరిహారం నేటి వరకు ఆ నిర్వాసితులకు ఇవ్వలేదు చేరలేదు. నేటికీ సుమారు ఏడు సంవత్స రాలు..ఇదే ప్రాజెక్టు కింద నష్టపోయే నిర్వాసితులకు ఒక్కొక్క చోట ఒక్కొక్క తీరుగా ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఇస్తామన్న ఎనిమిది లక్షలు ఇంతవరకు ఇవ్వలేదు మేము ముక్తకంఠంగా నిర్వాసితుల తరపున ప్రభుత్వాన్ని అడిగేది ఒకటే ఇస్తామన్న నష్టపరిహారం మాకు వద్దు మాకు మా భూములకు ప్రస్తుత గవర్నమెంట్ ల్యాండ్ వాల్యూ ప్రకారం ఎకరాకు రూ.40 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, ఆయిల్ పామ్ చెట్టుకు 1,50,000 ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి అత్యధికంగా నిర్వాసితులు, మహిళా రైతులు హాజరైనారు

## విద్యార్థులపై లాఠీచార్జిని తీవ్రంగా ఖండించిన వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్

**"విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోంది**

**"కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి: కట్ల సంతోష్**

*వైరా టౌన్ జూలై 21 (ప్రభాతవార్త*

) ఢిల్లీలో విద్యార్థులు, యువత చేపట్టిన శాంతియుత నిరసనపై పోలీసులు లాఠీచార్జి చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తీవ్రంగా ఖండించారు. విద్యా వ్యవస్థలో నెలకొన్న అవకతవకలు, నీట్, జేఈఈ పరీక్షల పేపర్ లీకేజీలు తదితర అంశాలపై పార్లమెంట్‌కు ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు, యువతపై ఢిల్లీ పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి రోడ్డుపై ఈడ్చుకుంటూ విచక్షణారహితంగా లాఠీచార్జి చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం దారుణమని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సింది పోయి వారి గొంతును అణచివేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. విద్యా వ్యవస్థలో జరిగిన వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర



విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ చరిత్రలో ఈ ఘటన ఒక చీకటి రోజుగా నిలిచిపోతుందని పేర్కొన్న కట్ల సంతోష్, విద్యార్థులపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, ఈ ఘటనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమోటోగా స్వీకరించి సమగ్ర నివేదిక తెప్పించి, విద్యార్థుల హక్కుల ఉల్లంఘనకు బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులు తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపే రాజ్యాంగబద్ధ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, బలప్రయోగంతో ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని కట్ల సంతోష్ పేర్కొన్నారు.

## ఢిల్లీలో విద్యార్థిని విద్యార్థులపై లాఠీ చార్జ్ చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలి.

**ఏన్కూరు ప్రధాన సెంటర్ లో నిరసన.**

**కేంద్ర మంత్రి ధర్మేందర్ ప్రధాన్ దిష్టి బొమ్మ దగ్ధం.**

**సీపీయం మండల కార్యదర్శి దొంత బోయిన నాగేశ్వరరావు.**

*ఏన్కూరు, జూలై 21, ప్రభాతవార్త:*

ఢిల్లీలోని..జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థిని..విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేసి న పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని..కోరుతూ సీపీయం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏనుకూరులో ప్రధాన జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్ర ధాన్ వెంటనే రాజీనామా చేయాలి అని ఆయన దిష్టిబొమ్మను ప్రధాన సెంటర్లో దహనం చేశారు. ఈ సందర్భంగా సీ పీయం మండల కార్యదర్శి దొంత బోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ..ఢిల్లీలో విద్యార్థిని..విద్యార్థులు శాంతి యుతంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపడుతుంటే..పోలీ సులు కర్కశంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని..కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయా లని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన నీట్ పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో..గత 22 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న వాంగ్ చుక్ కు మద్దతుగా విద్యార్థిని..విద్యార్థులు శాంతి యుతంగా నిరసన కార్యక్రమం చేపడితే..కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిం చి విద్యార్థులపై పోలీసులతో లాఠీ ఛార్జ్ జరిపిందని ఇది నియంతృత పాలనకు నిదర్శనం అని ఆయన అన్నారు. విద్యార్థులపై లాఠీచార్జి చేసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని..ఎన్.ఏ.టి సంస్థను వెంటనే ర ద్దు చేయాలని..కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇలాంటి ప్రజా వ్యతిరేక..నిరంకుశ పాలనను కొనసాగిస్తే సీ పీయం పార్టీ చూస్తూ ఊరుకోదని వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అ దే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం..ఖాళీగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్ర భుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లెవాడ మాజీ ఎంపీటీసీ సభ్యులు భూక్య లక్ష్మ,సీపీయం మండ ల కమిటీ సభ్యులు ఏర్పుల రాములు,బుచ్చాల వెంకటేశ్వర్లు,కాలంగి నాగయ్య,సూడే ధర్మ,పాల్గొన్నా రు.



## విద్యా శాఖలో ఆడిట్ నిర్వహించిన ఆడిట్ కమిటీ సభ్యులు

*వైరా టౌన్ జూలై 21 (ప్రభాతవార్త)*

రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ లో జరుగుతున్న సోషల్ ఆడిట్ లో భాగంగా వైరా మండలంలోని ఉన్నత పాఠశాలల్లో ఈరోజు సోషల్ ఆడిట్ ప్రారంభమైంది. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ నియమించిన సోషల్ ఆడిట్ కమిటీ సభ్యులు. సంపత్, చైతన్య కుమార్ తొలి రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గన్నవరంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి గరకపాడు కాంప్లెక్స్ పరిధిలోని గరికపాడు, సిరిపురం (కెజి) ఉన్నత పాఠశాలలు అలాగే గవర్నమెంట్ హై స్కూల్ వైరా, రెబ్బవరం క్లస్టర్స్ పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో సోషల్ ఆడిట్ నిర్వహించబడుతుంది. ఈ ఆడిట్ లో పాఠశాలలకు మంజూరైన నిధుల వినియోగం, భౌతిక సౌకర్యాలు, విద్యుత్ తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు, పారిశుద్ధం, ప్రయోగశాలలు, డిజిటల్ పరికరాల వినియోగం, క్రీడా సామగ్రి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆడిట్ కమిటీ విచారించింది. సోషల్ ఆడిట్ అనంతరం సమగ్ర నివేదికను రాష్ట్ర పాఠశాల విద్యాశాఖకు సమర్పించనున్నారు. ఆడిట్ కమిటీ సభ్యులు చైతన్య కుమార్ మాట్లాడుతూ. అందరు ప్రధానోపాధ్యాయులు సోషల్ ఆడిట్‌కు సంబంధించిన రికార్డులు, నివేదికలు, ధ్రువపత్రాలు, మెటీరియల్, స్టాక్ రిజిస్టర్స్ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చావా శ్రీనివాసరావు, గన్నవరం గ్రామ సర్పంచ్ యేసు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ముచ్చర్ల లో బోరు మోటర్ రిపేర్ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ

*కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ మంగళ వారం బోరు మోటర్ కు మరమ్మతులు నిర్వహించారు. గొల్ల బజార్ లో ఉన్న బోరు మోటారు రిపేరు కొరకు బోరును పైకి లేపు తుండగా రాకపోతే చైన్ రిడ్ తో మరమ్మ తులు నిర్వహించారు. పైప్లైన్ లీక్ పనులు కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి పి. అనురా ధ, పంచాయతీ వార్డ్ సభ్యులు, గ్రామ పెద్ద లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## కామేపల్లి లో వైభవంగా చండి, లక్ష్మీ గణపతి హోమాలు

*కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లిలో గత రెండు రోజులుగా బాలత్రిపుర సుందరి ఇష్ట కామేశ్వరి స్వామి దేవాలయ ప్రాంగణం లోని గురుదేవుల మందిరంలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో హోమాలు నిర్వ హించారు. గ్రామంలో గురుహరి హర మహా క్షేత్ర ఆలయ నిర్మాణాలకి అనుకూలత సిద్ధించేందుకు అవధానులు బలగం భా ర్గవ శర్మ శిష్య బృందం



శరన్ పవన్, సాయి రామకృష్ణ నరసింహ శర్మ నేతృత్వం లో శివునికి లక్ష్మీ ్మ పాశుపత అభిషేకం, చండీ హోమం, మంగళవారం 401 తామర పూలతో లక్ష్మీ ్మ మూల మంత్ర సహిత లక్ష్మీ ్మ గణపతి హోమం తో పాటు 41 సార్లు మండల హనుమాన్ చాలీసా పారాయణం అత్యంత వైభవంగా కన్నుల పం డుగ జరిగింది. అభిషేకాలు, హోమం విశిష్టతను భక్తులకు భార్గవ శర్మ వివరి ంచారు. అవధూతేంద్ర భక్తమండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, వాస్తు పండితులు ఫణి శర్మ, మహంకాళి రామ నరసయ్య, దమ్మాలపాటి శివాజీ, బండి శ్రీనివాస్, కేశగాని నాగయ్య, ఎర్ర తిరుపతిరావు, దీవెల నరసింహారావు, శేషారావు, కోటగిరి రాము ,రాజేంద్రప్రసాద్, గుగ్గిల రవి, మనోజ్ కుమార్, పి. సైదులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా మారిన ప్రధాన రహదారి

**గుంటల మయమైన సిసి రహదారి**

**నిధుల మంజూరి కోసం నిరీక్షన**

**ఎమ్మెల్యే సారు పట్టించుకోండి!**

*కారేపల్లి జులై 21 ప్రభాతవార్త*

భాగ్యనగర్ తండా ఆర్ అండ్ బి రోడ్డు నుండి పంచాయతీ కార్యాలయం వెళ్లే ప్రధాన రహదారి మార్గం అధ్వాన్నంగా మారడంతో పాటు గ్రామస్తుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో ఏర్పాటుచేసిన సిసి రహదారి మార్గం గుంటలమయమై వరద నీరు నిలుస్తుండడంతో పాదచారులు సైతం నడవలేని దుస్థితి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి . సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామం నందు కొన్ని సంవత్సరాల క్రితం సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. గతంలో వేసిన రోడ్డు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడంతో కొద్ది నెలల్లోనే రహదారి పూర్తిగా పగిలిపోవడంతో పాటు లోతైన గుంటలు ఏర్పడ్డాయి. దీనికి తోడు సరైన డ్రైనేజీ మార్గం లేకపోవటం కూడా ప్రధాన సమస్యగా మారింది దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రహదారికి ఇరువైపులా కొందరు ఎత్తుగా మట్టి పోయడంతోపాటు ఇళ్ళ ముందు మెట్లు ఏర్పాటు చేశారు. దీంతో రహదారి మార్గం ఇరుకుగా మారడంతో పాటు ఎదురుగా వాహనాలు వస్తే పక్కకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గతంలో పంచాయితీ పాలకవర్గం పట్టించుకోకపోవడంతో నేడు మరింత అధ్వానంగా తయారైంది. కొందరు రహదారి మార్గం పై వాడుక నీరు ప్రవహిస్తుండటం ఇబ్బందికరంగా మారింది. ప్రస్తుత పరిస్థితులు సీసీ రహదారి మార్గాన్ని పూర్తిగా తొలగించి నూతన సీసీ ఏర్పాటు జరిగేలా వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.



## వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయండి...

**- మున్సిపల్ సమావేశంలో చైర్పర్సన్...**

**సత్తుపల్లి జూలై 21 ప్రభాతవార్త:**

వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటల వైపుఆరు తడి పంటలు వేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాష కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కౌన్సిలర్స్ తో సమావేశంనిర్వహించారు.జూలై 15 నాటికి రావలసిన వర్షపాతం రాకుండా లోటు వర్షపాతం నమోద అయినా కారణంగాఎల్ నినో ప్రభావం మూలంగా మళ్లీ సెప్టెంబర్ నెల నాటికి ఇదే ప్రభావం ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది అని సమావేశంలో ఆమె వివరించారు. ఇప్పటికే భూగర్భ జలాలు నీటిమట్టం తగ్గిన కారణంగా వరి పంటలు బదులు ప్రత్యామ్నాయంగా ఆరు తడి పంటలు వేసుకోవాలని ఈ సందర్భంగా చైర్పర్సన్ వివరించారు.



మున్సిపాలిటీ పరిధిలోని వినియోగించే మిషన్ భగీరథ త్రాగునీరు బోర్వెల్ ద్వారా డైరెక్ట్ వాటర్ ను ప్రజలు జాగ్రత్తగా వినియోగించుకోవాలని చైర్పర్సన్ ఎండి రెహానా కమల్ పాష సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, మేనేజర్ శ్రీనివాస్, కౌన్సిలర్స్ గ్రాండ్ మోలాలి, బండారు శరత్ చంద్ర, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, జగన్నాథం శ్రీను వీరివాడ అపర్ణ నాగభూషణం, మహమ్మద్ నసీమా, తదితర లతోపాటు మున్సిపల్ సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు.




## ఈనెల 26న జరిగే ఏఐటీయూసీ మూడవ రాష్ట్ర మహాసభల జయప్రదం చేయండి...

**సత్తుపల్లి జూలై 21 ప్రభాతవార్త:**



తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ అండ్ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ లుఈ నెల 26వ తారీఖున ఖమ్మం జిల్లా రఘునాధపాలెం లో జరప తలపెట్టిన మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలు సందర్భంగా సత్తుపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మంగళవారం పర్యటించి ఈనెల 26న జరప తలపెట్టిన ఈ రాష్ట్ర మహాసభ కు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని రామకృష్ణ కోరారు. ఆయన వెంట సిపిఐ జిల్ మండల కార్యదర్శి తడికమల్ల యోబు బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీను, ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి మాగంటి రాజశేఖర్, కల్లూరు ప్రధాన కార్యదర్శి జానుపాటి మల్లేష్ ,మండల ఉపాధ్యక్షులు బానోత్ రమేష్ ,ఖమ్మంపాటి మహేష్ ,సత్తుపల్లి మండల నాయకులు ఉమామహేశ్వరరావు, ఓంకార్సత్యనారాయణ, వెంకట్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలుర హాస్టల్ సందర్శించిన డాక్టర్ మట్టా, మున్సిపల్ చైర్ పర్సన్..

**సత్తుపల్లి జూలై 21 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని లలితకుమారి హాస్పటల్ రోడ్డులో గల వెనుకబడిన కులాల బాలుర సంక్షేమ హాస్టల్ సురాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాష, బొంతు సుమలత వేణు, లు మంగళవారంసందర్శించారు. ఈ హాస్టల్ లోని భోజనం గదిని ,హాస్టల్ పిల్లలుగదిని ,బాత్రూంలను, క్రీడా ప్రాంగణం లను, వారు పరిశీలించారు. ప్రభుత్వం పిల్లలకు అందిస్తున్న మెనూ ప్రకారం ఆహార పదార్థాలు సక్రమంగా అందిస్తున్నారా లేదా అని సంబంధిత హాస్టల్లో వార్డెన్ వెంకటేశ్వర్లు లను వారు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో అన్ని గదులు తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, హాస్టల్ ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటాలని వార్డెన్ వెంకటేశ్వర్లును డాక్టర్ మట్టా దయానంద్,



మున్సిపల్ చైర్ పర్సన్, లు సూచించారు. హాస్టల్ పురాతనమైనది కావటం వల్ల పిల్లలకు భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండాదీన్ని త్వరలో డిస్మెంటల్ చేద్దామని హాస్టల్ సిబ్బందికి వారు సూచించారు. హాస్టల్ సందర్శించిన వారిలో కౌన్సిలర్లు గ్రాండ్ మోలాలి, వీరివాడ అపర్ణ నాగభూషణం, బండారు శరత్ చంద్ర, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా,తదితరులు ఉన్నారు.

## సత్తుపల్లి సింగరేణిలో "మాస్ ప్లాంటేషన్ డ్రైవ్"..

**- 10 వేలు మొక్కలు నాటేందుకు ప్రణాళిక: జీఎం**

**సత్తుపల్లి జూలై 21 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి ఏరియా వ్యాప్తంగా బొగ్గు మంత్రిత్వ శాఖ ,కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్, ఆదేశాలు మేరకు, సింగరేణి యాజమాన్యం సూచనల మేరకు ఏరియా పరిధిలోని జెవిఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు పార్కింగ్ యార్డ్ ప్రాంగణంలో భారీ వృక్షో రోపణ కార్యక్రమం ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి సింగరేణి ఏరియా వ్యాప్తంగా పదివేల మొక్కలు నాటడం జరిగిందని జనరల్ మేనేజర్ చింతల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తి తో పాటు పర్యావరణ పరిరక్షణ, హరితరక్షణ, సింగరేణి సంస్థ ప్రాథమిక బాధ్యత అని జి ఎం అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జీఎం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఏరియా పరిధిలోని జేవీఆర్ కిష్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ అధికారులు ఎన్విఆర్ ప్రహ్లాద్, సునీల్ వర్మ,




జేవిఆర్ సిహెచ్ పి డిప్యూటీ జీఎం సాయినాథ్, ఫారెస్ట్, పర్యావరణ విభాగం, ప్రతినిధులు తో పాటు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరావు, సీఎం ఓ ఏ ఐ వైస్ ప్రెసిడెంట్ డి రమేష్ బాబు, వెల్ఫేర్ అధికారులు శ్రీనివాసరావు, డి కావ్య, తదితరులు హాజరై మొక్కలు నాటారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు చివరి అవకాశం

**- కల్లూరు మున్సిపల్ కమిషనర్ జి.సాయి కృష్ణారెడ్డి**

**కల్లూరు జూలై 21 ప్రభాతవార్త:**



ఎల్ఆర్ఎస్ 20 20 క్రింద పెండింగ్లో ఉన్న ఫీజుల చెల్లింపు పై తెలంగాణ ప్రభుత్వం 25 రాయితీ ప్రకటించిందని కల్లూరు మున్సిపల్ కమిషనర్ జి సాయి కృష్ణారెడ్డి తెలిపారు. జులై 31 లోపు ఫీజు చెల్లిస్తేనే ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపారు అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు మరిన్ని వివరాలకు కల్లూరు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే జన్మదిన వేడుకలు..

**సత్తుపల్లి జూలై 21 ప్రభాతవార్త:**

జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు మల్లికార్జున ఖర్గే పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు హాజరై మంగళవారం కేక్ కట్ చేసి ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ తో పాటు పలువురు కాంగ్రెస్ ప్రముఖులు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహ్నా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, మండల,పట్టణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాది



చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, పింగళి శామ్యూల్, కౌన్సిలర్స్ గ్రాండ్ మోలాలి, ఇరువాడ అపర్ణ నాగభూషణం, జగన్నాథం శీను, బండారు శరత్చంద్ర, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## మణుగూరులో ఉచిత హెల్త్ క్యాంప్

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21:** మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని టీటీడబ్ల్యూఆర్ఎస్ లంకమల్లారంలో 1415 సంవత్సరాల బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించి, హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేసినట్లు వైద్యాధికారులు మంగళవారం తెలిపారు. వ్యాక్సినేషన్ అనంతరం విద్యార్థినులకు హెల్త్ క్యాంప్ నిర్వహించి అవసరమైన ఆరోగ్య సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కే డాక్టర్ ఉమాదేవి, సూపర్వైజర్లు సత్తెమ్మ, స్వరూప రాణి, జానకి, రాంప్రసాద్, సుమ, రాధా ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## బీభత్సం సృష్టిస్తున్న వీధి కుక్కలు

**కల్లూరు, జూలై 21, ప్రభాతవార్త:** కల్లూరు మున్సిపాలిటీలో వీధి కుక్కలు బీభత్సం సృష్టిస్తున్నాయి. రోడ్లపై వచ్చి వెళ్లే వారినీ, వాహనదారులను వెంబడిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. స్కూల్ పిల్లలు రోడ్లపై వెళ్లాలంటేనే ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా కల్లూరు మున్సిపాలిటీ తో పాటు కప్పల బంధం, పుల్లయ్య బంజర్, తండాలలో సైతం కుక్కలు పెద్ద సంఖ్యలో గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మున్సిపాలిటీ అధికారులు తక్షణమే కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని కల్లూరు మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.



# డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి







## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**జిల్లాలో 90 శాతం డిజిటలైజేషన్ లక్ష్యాన్ని చేరుకోవాలి**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి నిర్వహించిన వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఖమ్మం అర్బన్, జులై 21(ప్రభాతవార్త)**

ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని వేగవంతం చేసి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియ, ఫిర్యాదుల పరిష్కారం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరిస్తూ, ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 80 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని, ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 65 శాతం డిజిటలైజేషన్ జరిగిందని తెలిపారు. జిల్లాలో శాశ్వతంగా ఇతర ప్రాంతా లకు వెళ్లిన, మరణించిన ఓటర్ల సంఖ్య సుమారు 55 వేలు (5 శాతం) ఉండగా, వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటే జిల్లాలో సుమారు 85 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లేనని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు.

సోమవారం ఒక్కరోజే జిల్లాలో 20 వేల మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశామని, ఇదే వేగంతో పనులు కొనసాగిస్తే రానున్న ఐదు రోజుల్లో 90 శాతం డిజిటలైజేషన్ లక్ష్యాన్ని చేరుకుంటామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించిన మేరకు ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) లక్ష్యం మేరకు ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేసేలా కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. ప్రతిరోజూ డిజిటలైజేషన్ పురోగతిని సమీక్షిస్తూ లక్ష్యాలను సాధించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, 50 శాతం కంటే తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.

జిల్లా స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించి బీఎల్‌వోలకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రతి ఓటరుకి అందించిన ఎన్యూమరేషన్ ఫారం నింపడంలో బీఎల్‌వోలు ప్రజలకు సహకరించా లని, ఎన్నికల సంఘం రూపొందించిన అవగాహన వీడియోలను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్డీసీ సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డీటీ అన్సారీ, ఇతర ఎన్నికల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడమే లక్ష్యం

**రీజనల్ మేనేజర్ పిజియన్ శర్మ**

**కొత్తగూడెం టౌన్, జులై 21 ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో సీఎఫ్ఎల్‌లు, సీఎస్‌పీలు కీలక పాత్ర పోషించాలని కొత్తగూడెం రీజనల్ మేనేజర్ పిజియన్ శర్మ అన్నారు. మంగళవారం సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ (సీఎఫ్ఎల్) ఆధ్వర్యంలో కొత్తగూడెం ఆర్సీఓ పరిధిలోని సీఎఫ్ఎల్ ప్రతినిధులు, సీఎస్‌పీలతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. అటల్ పెన్షన్ యోజన (ఏపీవై), ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన (పీఎంఎస్‌బీవై), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై) వంటి సామాజిక భద్రత పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే జన్ ధన్ ఖాతాల్లో పెండింగ్‌లో ఉన్న రీకేవైసీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త బ్యాంకు ఖాతాలు తెరవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎస్‌పీలకు సూచించారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, ఎఫ్ఐ మేనేజర్ భాను పద్మశ్రీ, పే పాయింట్ జిల్లా మేనేజర్ బాదావత్ కిషోర్, సీఎఫ్ఎల్ కోఆర్డినేటర్ నాగేందర్‌తో పాటు సీఎస్‌పీ, సీఎఫ్ఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎక్కితే 100....... దిగితే 80

**ఆర్టీసీ డ్రైవర్ ల చేతివాటం**

**మోసపోతున్న పల్లెటూరి ప్రజానీకం**

**అశ్వాపురం, ప్రభాతవార్త, జులై 21**

ఆర్టీసీ డ్రైవర్ల చేతివాటంతో పల్లెటూరి ప్రజానీకం మోస పోతున్నారు. ఆర్టీసీ బస్సు లకు, లాంగ్ సర్వీసులకు డ్రైవర్లే కండక్టర్లుగా వ్యవహరిం చడంతో వారు ఇష్టారీతిన టికెట్లను కొడుతున్నారు. మంగళవారం ఉదయం TS 28Z 0124 లగ్జరీ బస్సు మణుగూరు డిపో నుంచి హైదరాబాద్ వెళుతుండగా మార్గమధ్యంలో ఒక ప్రయాణికుడు ఉదయం 10 15 గంటలకు మొండికుంట వద్ద నుండి కొత్తగూడెం వరకు ప్రయాణించగా అతనికి 100 రూపాయల టికెట్ ఇచ్చారు. అదే ప్రయాణికుడు తిరుగు ప్రయాణంలో కొత్తగూడెం నుండి మొండికుంట కు హైదరాబాదు నుండి మణుగూరు వచ్చే TS 28Z 0126 లగ్జరీ బస్సు లో ప్రయాణించగా దానిలో 80 రూపాయలు టికెట్ ఇచ్చారు.


Manugur Depot
20116A73460 21/07/26 10:15
Service Number: LH11
SUPER LUXURY
MNGR-HYD Trip No: 1
ASWAPURAM TO
KOTHAGUDEM BS
Oprs Number: 8871
Seat No: 25
Ticket Type: SS
ADT: 1 x 100.00=₹ 100.00
Total ₹ 100.00
Payment Mode: Cash
CND: 826693 DRV: 826693
Waybill: 23424505Bus: TS28Z0124
ETIM No: I032600056 v1.9.47
NOT TRANSFERABLE
HAPPY JOURNEY
HELP LINE NO - 040 69440000


Manugur Depot
20635A70303 21/07/26 15:38
Service Number: HH09
SUPER LUXURY
BHEL-KMM-MNGR Trip No: 2
KOTHAGUDEM BS TO
MONDIKUNTA-ASWAPURAM
Oprs Number: 8955
Seat No: 26
Ticket Type: SS
ADT: 1 x 80.00 =₹ 80.00
Total ₹ 80.00
Payment Mode: Cash
CND: 826508 DRV: 826508
Waybill: 23410153Bus: TS28Z0126
ETIM No: I032600050 v1.9.47
NOT TRANSFERABLE
HAPPY JOURNEY
HELP LINE NO - 040 69440000

మొండికుంటలో బస్సు ఎక్కి కొత్తగూడెం ప్రయాణించినప్పుడు వంద రూపాయల టికెట్టు, కొత్తగూడెం నుంచి మొండికుంట కు తిరుగు ప్రయాణంలో 80 రూపాయలు టికెట్ ఇవ్వడంతో ఆశ్చర్య పోవడం ప్రయాణికుడి వంతు అయింది. మొండికుంట లో మణుగూరు డిపో నుంచి బయలుదేరే ప్రతి బస్సు, ప్రతి సర్వీస్‌కు కూడా స్టాప్ ఉంటుంది. కానీ కొంతమంది డ్రైవర్లు మొండికుంట స్టేజి నుంచి ప్రయాణిస్తున్న ప్రయాణి కులకు ఈ స్టేజి నుంచి టికెట్ కొట్టకుండా అశ్వాపురం స్టేజి నుంచి టికెట్లు కొడుతున్నారు. వారు అలా చేయడం వల్ల ప్రయాణికులు అధిక చార్జీలు చెల్లించవలసి వచ్చి మోసపోతున్నారు. ఇట్టి సంఘటనపై ఈ టికెట్ల వ్యవహారంపై సదరు ప్రయాణికుడు ఆధారాలతో ఆర్టీసీ ఉన్నతాధికా రులకు వినియోగదారుల ఫోరంను సంప్రదించనున్నట్లు తెలిపాడు.

## ఇల్లందు-బొమ్మనపల్లి మార్గంలో ట్రాఫిక్ డైవర్షన్ ఎత్తివేత

**డిఎస్పీ ఆదినారాయణ**

**నేటి ఉదయం నుంచి వాహనాల రాకపోకలకు అనుమతి**

**కొత్తగూడెం క్రైమ్, జులై 21 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రం సమీపంలోని ఇల్లందు క్రాస్ నుండి బొమ్మనపల్లి క్రాస్ మధ్యలోని లోతువాగు గ్రామం వద్ద జాతీయ రహదారి పై ఉన్న ఓవర్ బ్రిడ్జికి చేపట్టిన మరమ్మత్తు పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో అమలులో ఉన్న ట్రాఫిక్ డైవర్షన్ ఆంక్షలను మంగళవారం ఉదయం 8 గంటల నుండి ఎత్తివేస్తున్నట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. ఉదయం నుంచి వాహనాలు యథావిధిగా ఓవర్ బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించవచ్చని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, సూచిక బోర్డులు, ట్రాఫిక్ పోలీసుల సూచనలను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో మరమ్మత్తు పనులు సజావుగా పూర్తయ్యాయని, భవిష్యత్తులో కూడా ట్రాఫిక్ నిర్వహణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా మరమ్మత్తు పనులను పూర్తి చేయడంపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సంబంధిత అధికారులను, ఇంజినీరింగ్ సిబ్బందిని మరియు పోలీసు అధికారులను అభినందించారు.

## రామవరం డిస్పెన్సరీలో డాక్టర్, సిబ్బందిని ఏర్పాటు చేయాలి

**జీఎం షాలెం రాజును కలిసిన ఎండి రజాక్**

**రుద్రంపూర్, జులై 21 ప్రభాతవార్త**



రామవరం డిస్పెన్సరీ నందు డాక్టర్ను, సిబ్బందిని ఏర్పాటు చేయాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును కలిసి వినతి పత్రం ఇచ్చిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, అనంతరం జి.యంతో మాట్లాడుతూ... డిస్పెన్సరీ నందు ప్రస్తుతం నర్సు ఒకరు మాత్రమే ఉన్నారని డాక్టర్ను, కొంత సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది, రామవరంలో రిటైర్డ్ కార్మికులు, ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న కార్మికులు, డీఎల్ఆర్ కార్మికులు, ఎక్కువ ఉన్నందున, డాక్టర్ సేవలు ఉద్యోగులకు అత్యవసరమని, రిటైర్డ్ అయిన ఉద్యోగులు బీపీ, షుగర్, టాబ్లెట్ తెచ్చుకోవాలంటే కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కి వెళ్లాల్సి వస్తుంది, ఆటో చార్జీలు ఎక్కువ అవుతున్నవి, డాక్టర్, సిబ్బందిని ఏర్పాటు చేస్తే కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కి వెళ్లకుండా రామవరం డిస్పెన్సరీలోనే చూయించుకునే అవకాశం ఉంటుందని అదే విధంగా ఉద్యోగులు కూడా డ్యూటీ ఆబ్సెంట్ చేసుకోకుండా ట్రీట్మెంట్ చేసుకోవచ్చని, ముఖ్యంగా బీపీ షుగర్ టాబ్లెట్ల తోపాటు కుటుంబ సభ్యులకు కూడా ట్రీట్మెంట్ చేయించుకునే అవకాశం కల్పించిన వారవుతారని తమకి ఐఎన్టియుసి యూనియన్ ద్వారా తెలియజేయడం జరిగింది. జీఎం సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని తెలియజేయడం జరిగింది.

## మెడికల్ బోర్డు ఫలితాలపై పునఃసమీక్ష చేయాలి: ఏఐటీయూసీ

**కొత్తగూడెం, జులై 21 ప్రభాతవార్త**

సింగరేణిలో ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించిన కార్పొరేట్ మెడికల్ బోర్డు ఫలితాలపై పునఃసమీక్ష చేపట్టి అనారోగ్య కార్మికులకు న్యాయం చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపు మేరకు మంగళవారం సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, విభాగాల్లో వినతిపత్రాలు సమర్పించారు.

సుమారు 2 వేల మంది కార్మికులు మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తుండగా కేవలం 120 మందికే బోర్డు నిర్వహించడం, వారిలో 24 మందిని మాత్రమే ఇన్వాలిడేషన్‌కు అర్హులుగా ప్రకటిం చడం అన్యాయమని నాయకులు పేర్కొన్నారు. అర్హులైన కార్మికులందరికీ మరోసారి కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించి న్యాయం చేయాలని, వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు.

## జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు....

### సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించాలి...

### కలెక్టర్ చిత్రా మిశ్రా

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:*

జాతీయ రహదారుల పై ప్రమాదాల నివారణకు సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించేందుకు రవాణా, పోలీస్, నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ రహదారులపై రోడ్డు భద్రత ప్రమా దాల నివారణ, సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలు తదితర అంశాలపై ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీసు, రవాణా, ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులు సమ న్వ యంతో రహదారుల భద్రత, ప్రమాదాల నివారణకు తగిన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. "జిల్లా రహదారి భద్రతా టాస్క్ ఫోర్స్" ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రతకు సంబంధించి చేపట్టిన చర్యలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం "రైట్ ఆఫ్ వే" మార్గం వెంబడి కొత్తగా ఎలాంటి వాణిజ్య నిర్మాణాలు అనుమతించరాదని, మున్సిపల్, ట్రేడ్ లైసెన్స్ వంటివి "రైట్ ఆఫ్ వే" వెలుపల ఏర్పాటు చేయకుండా చూడాలని, ఎలాంటి కొత్త అనుమ తులూ ఇవ్వరాదని పేర్కొన్నారు. జాతీయ రహదారుల వెంట ఆక్రమణలు పరిశీలించేందుకు, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు డ్రోన్ ద్వారా నిఘా ఉంచాలని తెలిపారు. రోడ్డు భద్రత చర్యలకు అవసరమైన నిధులు కేటాయిస్తామన్నారు. జాతీయ రహదారుల వెంట గట్టి నిఘా, పెట్రోలింగ్, అక్రమ పార్కింగ్ వంటి అంశాలను పర్యవేక్షి ంచాలని పోలీస్, రవాణా, నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి పెట్రోలింగ్ కోసం పోలీస్ రవాణా శాఖ సిబ్బందితో కూడిన ప్రత్యేక హైవే నిఘా బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. స్పీడ్ డిటెక్టర్లు, కెమెరాలు, సైన్ బోర్డులు, ఎమర్జెన్సీ కాల్ బాక్సులు వంటివి పరిశీలించాలని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లాక్ స్పాట్ వద్ద హైమాస్ట్ లైటింగ్, స్పీడ్ ఎన్ ఫోర్స్ మెంట్ కెమెరాలు, మెట్రో రిఫ్లెక్టివ్ హెచ్చరిక సంకేతాలు వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. భారీ వాహన డ్రైవర్లకు విశ్రాంతి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ వైద్య సహాయం కోసం సమీప ఆసుపత్రులను మ్యాపింగ్ చేయాలని తెలిపారు. ఈ సౌకర్యాలను పరిశీలించాలని, లేని చోట్ల అవసరమైన చర్యలు తీసుకుని నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని పేర్కొన్నారు.



## దమ్ము చక్రాల ట్రాక్టర్లు రోడ్డు ఎక్కితే కేసులు..

### ఎస్ఐ నార బోయిన సంధ్య.

*ఏన్కూరు,జూలై 21, ప్రభాతవార్త :*



రోడ్లపై దమ్ము చక్రాల ట్రాక్టర్ నడిపితే కేసుల నమోదు చేస్తామని..ఎస్ఐ నారబోయిన సంధ్య హెచ్చరించారు. ఈసం దర్భంగా నారబోయిన సంధ్య విలేఖర్లతో మాట్లాడుతూ..వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపథ్యంలో కేజీ వీల్ ట్రాక్టర్ ను రోడ్లపైకి నడిపితే..బీటి..సీసీ రోడ్లు ధ్వంసమవుతాయని ఆమె తెలిపారు. ట్రైర్లతో పొలాల వద్దకు వెళ్లి..అ క్కడే దమ్ము చక్రాలు అమర్చుకోవాలని..లేకపోతే రబ్బరు తొడుగుతో రోడ్లపైకి రావాలని ఆమె సూచించారు. దమ్ము చక్రాలతో రోడ్లపైకి రావడం వల్ల కోట్లాది రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న రోడ్లు గాడులు పడుతూ..మార్జనులు దె బ్బతింటూ..గోతులు ఏర్పడి ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆమె చెప్పారు. మైనర్లను డ్రైవర్లుగా నియమించు కోవద్దని..డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని..నిబంధనలు పాటించని యజమానులపై చర్యలు తప్పవని ఆ మె తెలిపారు. ఎవరైనా రోడ్ల పై కేజీ వీలుతో ట్రాక్టర్లు నడిపిస్తే ఫోటో తీసి పంపించాలని ఆమె కోరారు.

## తాళ్లగూడెం పంచాయతీ లో తుది దశకు చేరుకున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియ

### నల్లమోతు వెంకట నరసయ్య

*కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త:*

ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం కామేపల్లి మండలం తాళ్ల గూడెం పంచాయతీలో తుది దశకు చేరుకుం ది. గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లమోతు వెంకట నరసయ్య, బి ఎల్ వో, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫారం లు



పూరించే ప్రక్రియ తుది దశకు చేరుకున్న ది. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనక య్య ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సూచనల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం గా కొనసాగుతుంది. ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారములు పూర్తి చేయడం జరుగుతున్నది. ఓటరు వద్దకే నేరుగా వెళ్లి ఓటర్ కు ఏటువంటి అసౌకర్యం, ఇబ్బంది కలగకుండా వారి ఇంటి వద్దకే వెళ్లి ఫారం లు పూరించే బాధ్యతను బి ఎల్ వో, పంచాయతీ సెక్రెటరీ విజయ్ కుమార్, వెంకట నరసయ్య ఆధ్వర్యంలో తాళ్లగూడెం కాంగ్రెస్ నాయకులు ఒక తపస్సులా పనిచేస్తూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పూర్తి చేసే పనిలో నిమగ్నమవ్వగా నిర్దేశిత లక్ష ్యం వచ్చేనెల 3 కు ముందే తుది దశ కు చేరుకుంది. ఇప్పటీ వరకు 80.24 శాతం ఆన్లైన్ ప్రక్రియ పూర్తి అయ్యింది. మరో 13 రోజుల్లో మిగతావి ఆన్లైన్ కూడా పూర్తి చేసి ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేస్తామని వారు మంగళవారం పేర్కొన్నారు.

## కొమ్మినేపల్లి లో 85 శాతం ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి

### ఎన్యుమరేషన్ ఫారాలను బి ఎల్ వో లకు అందజేయాలి

### కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుదుండిగల శబరినాథ్

*కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామం లో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియ 85 శాతం పూర్తయిందని బి ఎల్ వో ల సూపర్వైజర్ గుడిపల్లి వెంకన్న, బి ఎల్ ఓ లు జి.శంకర్, సొందుబి, అరుణ మంగళవారం తెలిపారు. ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలలో తమ వివరాలను నమోదు చేసి



బి ఎల్ వో లకు అందజేశారు. ఈ సంద ర్భంగా కొమ్మినేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దుండిగల శబరినాథ్ మాట్లాడుతూ ప్రతి ఓటరు విధిగా తమ వివరాలను ఎన్యుమరేషన్ ఫారాలలో న మోదు చేసి బి ఎల్ వో లకు అట్టి ఫారాలు అందజేయాలని కోరారు. సర్ ప్రక్రియ ను విజయవంతంగా పూర్తిచేయాలని కో రారు. ప్రతి ఓటును కాపాడాలని అన్నారు. అర్హత కలిగిన ఓటరు మిగిలిపోకుండా ప్రతి ఇంటిని సందర్శించి అవసరమైన ఫారాలను పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బూత్ లో పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ బిఎల్వోలు, బిఎల్ఎలు నిర్దేశించిన గడువులోగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయకులు జన్నారపు లింగయ్య, తోటకూరి భద్రయ్య, దొడ్ల వెంకన్న, పల్లపు ప్రతాప్, మేకల సాయి తదితరులు పాల్గొన్నారు.

## రహదారులను ఉద్దేశపూర్వకంగా..నిరక్ష్యంగా దెబ్బతీయడం చట్ట రీత్యా నేరం.

### ఏన్కూరు ఎస్ ఐ.నారబోయిన సంధ్య.

*ఏన్కూరు,జూలై 21, ప్రభాత వార్త :*

ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం నిర్మించిన రహదారులను ఉద్దేశ పూర్వకంగా లేదా..నిరక్ష ్యంగా దెబ్బతీయడం చట్ట రీ త్యా నేరం మని ఎస్ఐ నారబోయిన సంధ్య అన్నారు. మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట గ్రామంలో ప్రధాన రహదారిపై ట్రాక్టర్‌కు ఫుల్ వీల్స్ (ఇనుప చక్రాలు) అమర్చి నడపడం వల్ల రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నట్లు గుర్తించామ ని ఆమె తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి తూతక్కలింగన్నపేట గ్రామానికి చెందిన కూచిపూడి నరసింహారావు పై ప్ర భుత్వ ఆస్తికి నష్టం కలిగించినందుకు సంబంధిత చట్టాల ప్రకారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నారబోయిన సంధ్య మాట్లాడుతూ..ట్రాక్టర్లకు లేదా ఇతర వాహనాల కు ఫుల్ వీల్స్..ఇనుప చక్రాలు అమర్చి సీసీ రోడ్లపై నడపడం వల్ల రహదారులు తీవ్రంగా దెబ్బతింటాయని దీని కా రణంగా ప్రజా ధనం వృథా కావడంతో పాటు రహదారులపై ప్రయాణించే వాహనదారులు..ప్రజలకు ప్రమాదం ఏర్ప డే అవకాశం ఉందని ఆమె తెలిపారు. అందువలన ఎవరైనా టాక్టర్లు లేదా ఇతర వాహనాలకు ఫుల్ వీల్స్ అమర్చి రహదారులపై నడిపి..ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు న మోదు చేపడతాయని ఆమె తెలిపారు.



## ఫోటో, వీడియో గ్రాఫర్ల వర్క్ షాప్ విజయవంతం

*కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల వెంకట లక్షి ్మ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వ హించిన ఫోటో, వీడియో గ్రాఫర్ల వర్క్ షాప్ విజయవంతం అయింది. వర్క్ షాప్ లో ఫోటో, వీడియో గ్రాఫర్లు అధిక సంఖ్య లో పాల్గొని సమస్యలపై చర్చించి తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ప్రభుత్వం తమను గుర్తించి న్యాయమైన సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని వారు కోరారు. అనంతరం వృత్తిపరమైన అంశాలపై కూడా వారు చర్చించడం జరిగింది. ఈ వర్క్ షాప్ లో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు వరికొల్లు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి షేక్ జహీర్, కోశాధికారి వరికొల్లు నగేష్, సుధాకర్ మహేష్, శ్రీను, తిరుపతి రెడ్డి, గౌరవ సలహాదారులు రాయల రా ఘవయ్య, జిల్లా సహాయ కార్యదర్శి వరికొల్లు లక్షీ ్మనారాయణ, కామ వెంకన్న, కారేపల్లి, ఏన్కూర్, రఘునాథపాలెం, జూలూరుపాడు మండ లాలకు చెందిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.



# మండలంలో కళ్యాణలక్ష్మి పథకం కలకలం

**పెండ్లి అయ్యి 12 ఏళ్లు అయినా కళ్యాణ లక్ష్మి ఇప్పిస్తానంటూ నెట్ సెంటర్ నిర్వాకుడు వేల రూపాయలు వసూళ్లు**

**ఘటన వెలుగులోనికి రావడంతో బాధితులకు డబ్బులు రిటన్ ఇచ్చిన నిర్వాకుడు..**

**మండలంలో మరికొన్ని నకిలీ కళ్యాణ లక్ష్మి ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం**

**నెట్ సెంటర్లో పంచాయతీ స్టాంపులు, రషీద్ బుక్స్ స్వాధీన పరుచుకున్న అధికారులు**


GOVERNMENT OF TELANGANA

SCHEDULE
FORM -A
(See section 12)

MARRIAGE CERTIFICATE

CERTIFICATE No. Cgd/12/2025

I, G. Rajendar panchayath Secretary hereby certify that I have registered under the Compulsory Registration of Marriage Act, 2002, the marriage of bridegroom Sri. Alkanta Upendra S/o. Venkulu R/o. Ayyannapalem with bride Smt. Battula Padamavathi D/o. Pichaiah R/o. Ayyannapalem solemnized on this 01/07 day of 2025 in pursuance of the memorandum dated the day of 08/10/2025 received by me and the same has been entered as Serial No. 12/2025 in Page No. 121 of the Register of Marriages maintained by me for the year.

Date : 08/10/2025

District Registrar of Marriages/ Marriage Panchayath Secretary Local Area Chandrugonda (M) Bhadradri Kothagudem (Dt)

Address:
Ayyannapalem (Village/ Municipality)
Chandrugonda (Mandal)
Bhadradri Kothagudem (District)

**చంద్రుగొండ ప్రభాతవార్త**

చంద్రుగొండ మండలంలో కళ్యాణ లక్ష్మి పథకం కలకలం సృష్టించింది పెళ్లయి 12 ఏళ్లు గడిచిన ఇద్దరు పిల్లలున్న కుటుంబానికి కళ్యాణ లక్ష్మి పథకం ఇప్పిస్తానంటూ నెట్ సెంటర్ నిర్వాకుడు వేల రూపాయలు వసూలు చేసిన ఘటన తెలుగులోనికి రావడంతో అధికారులు అవాక్ అయిన ఘటన మండలంలో చోటుచేసుకుంది వివరాల్లోనికి వెళ్తే...చంద్రుగొండ మండలం అయ్యన్న పాలెం గ్రామానికి చెందిన బత్తుల పిచ్చయ్య లక్ష్మి కుమార్తె కు గత 2018న పెళ్లయింది వీరికి ఆరు సంవత్సరాలు మరియు నాలుగు సంవత్సరాల అబ్బాయి అమ్మాయి ఉన్నారు ఇకపోతే ఆధార్ కార్డు పేర్లు మార్పు కోసం చంద్రు గొండ స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఓ నెట్ సెంటర్ లో బత్తుల లక్ష్మి తన కూతురు మనవడు మనవరాళతోవెళ్లి నిర్వాకుడుని సంప్రదించగా ఆధార్ కార్డుల సంగతి పక్కన పెడితే ఇప్పటివరకు మీకు కళ్యాణ్ లక్ష్మి వచ్చిందా? రాకపోతే మీకు నేను ఇప్పిస్తా అంటూ నమ్మ బల్లికి వచ్చిందానిలో సగం మీకు సగం నాకు అంటూ అడ్వాన్సుగా కొంత డబ్బులు తీసుకున్నాడు ఇంకేముంది మీ ఆధార్ కార్డులు జిరాక్స్ ఇస్తే చాలు మిగతాదంతా నేనే చూసుకుంటా అంటూ పురోహితుడు సర్టిఫికెట్ నుండి గ్రామపంచాయతీ మ్యారేజ్ సర్టిఫికెట్ వరకు అన్ని తనే సృష్టించి ఆన్లైన్ చేసి దాదాపు సంవత్సరం కావడంతో ఆ నోట ఈ నోట పడి గత మూడు రోజుల క్రితం వెలుగులోనికి రావడంతో అధికారులు బాధితులు వద్దకు వెళ్లి ఆన్లైన్ చేసిన సర్టిఫికెట్లు ఒరిజినల్ ఇవ్వాలని కోరగా అది ఏమి మాకు తెలియదు అన్ని నిర్వాకుడే చూసుకుంటాడు అని తెలిపారు దీంతో మీకు మరో రెండు రోజులు సమయాన్ని ఇస్తున్నాం కళ్యాణ్ లక్ష్మికి పేట్టిన ఆధారాలన్నీ ఒరిజినల్ చూపించాలని సంబంధిత అధికారులు తెలిపి సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలించగా కొన్ని సర్టిఫికెట్లలో సంతకాలు స్టాంపులు, ఫ్రోజరీ చేసినట్లు గుర్తించిన అధికారులు చంద్రుగొండ గ్రామపంచాయతీకి వెళ్ళు మ్యారేజ్ సర్టిఫికెట్ పరిశీలించగా రికార్డులలో లేకపోవడంతో అవాక్కైనారు పక్కనే ఉన్న నెట్ సెంటర్ తనిఖీ చేయగా అందులో గ్రామపంచాయతీ స్టాంపులు మరియు సంబంధించిన రసీద్ బుక్కులు స్వాధీనపర్చుకున్న అధికారులు గోప్యంగా ఉంచినట్లు సమాచారం కళ్యాణ్ లక్ష్మి పథకం కలకలంపై స్థానిక తాసిల్దార్ జగదీశ్వర ప్రసాదుని వివరణ కోరగా కళ్యాణ్ లక్ష్మి కలకలం వాస్తవమే అన్నారు చంద్రుగొండ సెంటర్లు కళ్యాణ లక్ష్మి పథకం కోసం ఆన్లైన్ లోఅయ్యన్నపాలెం గ్రామానికి చెందిన బత్తుల లక్ష్మి వైఫ్ ఆఫ్ పిచ్చయ్య అను పేరున ఆన్లైన్ చేసినారు ఆన్లైన్ లో


తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్


భక్తుల లక్ష్మి

2025లో పెళ్లి అయినట్లు ఉంది కానీ ఫీల్డ్ కెళ్ళి ఆర్ ఐ పరిశీలించగా ఆర్ఐ తెలిపిన వివరాలు ప్రకారం వారికి 2018 లోనే పెళ్లయినట్లు తెలిసింది వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు వారికి 2025లో ఇచ్చిన మ్యారేజ్ సర్టిఫికెట్ ఫేక్ అని తేలింది తో గ్రామపంచాయతీలో పరిశీలించగా గ్రామపంచాయతీ రికార్డులలో కూడా నమోదు కా లేదు దీంతో ... ఇంకా మా సిబ్బంది పూర్తి వివరాలు వివరాలు సేకరిస్తున్నారుఅందులో నిజమే అని తెలితేనకిలీ కళ్యాణ లక్ష్మి పథకం కోసం ఆన్లైన్ చేసిన నిర్వాకుడు పై అదేవిధంగా వారికి సహకరించిన వారిపై క్రిమినల్ కేస్ నమోదు చేయడం జరుగుతుందన్నారు

**ఆధార్ కార్డు మార్చాలని పోతే కళ్యాణ లక్ష్మి ఇప్పిస్తానని ఆశ చూపాడుబాధితులు**

మాకు పెళ్లయింది 2018లో మాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు మా పిల్లలకి ఆధార్ కార్డు కోసం వెళితే ఆధార్ కార్డులు పక్కన పెడితే నీకు కళ్యాణ్ లక్ష్మి వచ్చిందా రాలేదా ఒకవేళ రాకపోతే కళ్యాణ లక్ష్మి పిస్తానంటూ నమ్మించి మా వద్ద నుండి డబ్బులు తీసుకున్నాడు అన్ని తానే చూసుకుంటున్నానని తెలిపాడు అన్నట్లుగానే సర్టిఫికెట్లన్నీ తాను చూసుకొని ఆన్లైన్ చేసినాడు మాకు ఏమీ తెలియదు డబ్బులు వస్తాయన్న ఆశతో మాత్రమే సరే అన్నాను మూడు రోజుల క్రితం ఏమైందో తెలియదు మా ఇంటికి వచ్చి మీ డబ్బులు మీకే ఇస్తానని 30000 రూపాయలు ఫోన్ పే ద్వారా ఇచ్చాడు అని తెలిపారు ..


బాధితులు

**అంతా నిర్వాహకుడే చూసుకున్నాడు ....లక్ష్మి**

మాకు ఏమీ తెలియదు డబ్బులు వస్తాయన్న ఆశతో సరే అన్నాను నాకు చదువు రాదు మా అమ్మాయి ఆరోగ్యం సరిగా ఉండదు కళ్యాణ లక్ష్మీ వస్తే సగం పోయినా సగం అయిన వస్తాయన్న ఆశతో ముందుగా డబ్బులు ఇచ్చాను కానీ మళ్ళీ మా డబ్బులు మాకు ఇచ్చాడు ఆ సర్టిఫికెట్లు కి మాకు ఎలాంటి సంబంధం లేదు ...

**నిర్వాహకుడు వివరణ కోరగా ...**

నేను ఆన్లైన్ చేసిన మాట వాస్తవమే కానీ లేని ఏది ఫ్రోజరీ చేయలేదు మ్యారేజ్ సర్టిఫికెట్ గ్రామపంచాయతీ నుండి ఇచ్చారు బాధితుల ఇచ్చిన ధ్రువపత్రాలను బట్టి ఆన్లైన్ చేశానుఆన్లైన్ వరకు వెళ్ళింది అంటే జరుగుతున్న తతంగం అంతా అప్పటి అధికారులకు తెలియకుండానే ఆన్లైన్ వరికి వెళ్ళిందా ...ఇదే కాదు గ్రామపంచాయతీలో ఇంకా చాలా జరిగాయి అవన్నీ కూడా బయటకు వస్తాయి అంటూ తెలిపారు కాకపోతే కళ్యాణ లక్ష్మి ఇస్తానని వారి వద్ద నుండి కొంత

# నా తెలంగాణ కోటి రతనాల వీణ..

**-నేడు దాశరథి కృష్ణమాచార్యుల జయంతి**



**చిన్నగూడూరు, జూలై 21, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రజల కన్నీరు అగ్నిధారగా మలచి నిజాం పాలన మీదకు ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి తెలుగు మాట వినిపిస్తేనే ఒంటిపై తేళ్లు పాకినట్లు విహరించిన నాటి నిజాంను ముక్కుసూటిగా 'ఓ నిజాం పిశాచమా' అన్ని దిక్కరించి 'ముసలి నక్కకు రాచరికంబు దక్కునే' అని ఎదురించిన కవికి ఎన్ని గుండెలుండాలి.. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అంటూ చాటిన ప్రజాకవి దాశరథి జయంతి నేడు. అలాంటి తెలంగాణ యోధుడు ప్రముఖ కవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యులు పుట్టిన గడ్డ చిన్నగూడూరు దాశరథిని సజీవంగా కాకుండా తన విగ్రహాన్ని గ్రామస్థులు 30నవంబర్2008న తెలంగాణ యుద్ధనౌక గద్దర్ చేతుల మీదుగా దాశరథి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నారు.

**-దాశరథి జీవిత విశేషాలు:**

దాశరథి కృష్ణమాచార్యులు 22జూలై1925న మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు గ్రామంలో జన్మించారు. బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషన్, భోపాల్‌లో ఇంటర్మీడియెట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బి.ఏ చదివాడు. చిన్నతనంలోనే పద్యం అల్లడంలో ప్రావీణ్యం సంపాదించాడు. ప్రారంభంలో కమ్యూనిస్టు పార్టీ భావాలకు ఆకర్షితుడై పార్టీలో చేరారు. ఆ పార్టీ వైఖరి నచ్చక పార్టీ నుండి బయటకు వచ్చి హైద్రాబాద్ సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు. ఉపాధ్యాయునిగా, పంచాయతీ ఇన్‌స్పెక్టర్‌గా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేశారు. సాహిత్యంలో దాశరథి కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు వ్రాశారు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమి బహుమతులు గెల్చుకున్నారు. మీర్జాగాలిబ్ ఉర్దూ గజళ్లను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేరుతో అనువదించాడు.

**-నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం:**

నిజాం పాలనలో రకరకాల హింసలను అనుభవిస్తున్న తెలంగాణను ఊసి చలించిపోయి పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం దాశరథి పీడిత ప్రజల గొంతుకగా మారి నినదించాడు. ఆధ్రమహాసభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు. నిజామబాద్‌లోని ఇందూరు కోటలో ఆయనతో పాటు మరో 150మందిని ఖైదు చేసి అందులో వట్టికోట అళ్వారుస్వామి కూడా ఉన్నారు. పళ్లు తోముకోవడానికి బొగ్గు ఇవ్వగా దాంతో గొడలపై పద్యాలు వ్రాసి శిక్ష అనుభవించాడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా 1977నుండి 1983వరకు పనిచేశారు. 1987నవంబర్ 5న ఉదయం కాలకృత్యాలకు వెళ్లి దాశరథి అక్కడే పడిపోయి శాశ్వతంగా కన్నుమూశాడు.

**-చిన్నగూడూరు మండలానికి దాశరథి నామకరణం చేయాలి:**

ప్రముఖ కవి దాశరథి కృష్ణమాచార్యులు జన్మించిన చిన్నగూడూరు మండలానికి దాశరథి మండలంగా నామకరణం చేయాలని ప్రజలు, కళాకారులు, అభ్యుదయ వాదులు, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.